# సాధన

# తెలుగు

## కీ బుక్

### క్లాస్: 1-5

Sadhana Publications
Hyderabad, Telangana.
Email : sadhanapublications@gmail.com
Web : www.sadhanapublications.com

# సాధన తెలుగు - 1

## పేజీ -9,10

అ) అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఆ) ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

ఇ) 1) అర 2) ఒర 3) ఎర 4) ఔర

ఈ) 1) అమ్మ 2) ఈగ 3) ఊయల 4) ఒకటి 5) ఐదు

ఉ) 1) ఎలుక 2) ఆకు 3) ఉంగరం 4) ఈల

## పేజీ -14,15,16

ఆ) అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

ఇ) 1) కథ 2) అలక 3) తికమక

4) ఆకలి 5) కడవ 6) కమలం

ఈ)ఎ. 1) గంప 2) గంట 3) గంజి 4) గంధం

బి. 1) ఘనం 2) ఘనత 3) ఘటం

ఊ) 1) క

2) ట

3) డ

4) గ

5) జె



ఋ) 1) చరణం 2) కరణం 3) శరణం 4) భరణం

## పేజీ -20,21

అ) 1) తల 2) తబల 3) తరక 4) తడవ 5) తక్షణం

ఆ) 1) రథము 2) కథ 3) పథకం 4) గద

5) దడ 6) దళము

ఇ) 1) నవల 2) నడక 3) నలక 4) నరకం 5) నయనం

ఈ) ప – పగ, పడవ, పలక, పనస

ఫ – ఫలం, ఫలకం, ఫణి, ఫణం

ఉ) 1) భజన 2) భవనం 3) నభము 4) శుభము

5) భంగము 6) భటుడు 7) సభ 8) భరణం

ఋ) 1) కమల 2) అమల 3) కల 4) అల

## పేజీ -25

అ) 1) యమున 2) యతి 3) రమ 4) రథము

5) లవంగం 6) లత 7) వంకాయ 8) వల

9) శనగ 10) శంఖము

ఆ) 1) ష రా 2) స ంత 3) హ ంస 4) తా ళ ము

ఇ) 1) రక్ష, శిక్ష 2) అంపము, అంకె

## పేజీ –26,27

అ) అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ

చ ఛ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ

ష స హ ళ క్ష ఱ

ఆ) 1) ఏనుగుదంతం 2) బడిగంట

3) పంచదార డబ్బా 4) నెమలి పింఛము

ఇ) 1) కడవ 2) పడవ 3) పడక

4) నడక 5) గడప 6) వడ

ఈ) 1) పడవ 2) పండు 3) బంతి

4) అంపం 5) వల

ఉ) 1) మంచం 2) రథము 3) తలగడ 4) గద

ఊ) 1) బంతి, బండి

2) రమ, రంగులు

3) నగ, నంది

4) హంస, హలము

## పేజీ –35,36

అ) కా గా చా జా టా డా తా దా నా పా బా మా యా రా లా వా శా షా సా హా ళా

కి గి చి జి టి డి తి ది ని పి బి మి యి రి లి వి శి షి సి హి ళి

కీ గీ చీ జీ టీ డీ తీ దీ నీ పీ బీ మీ యీ రీ లీ వీ శీ షీ సీ హీ ళీ

ఆ) 1. కాలం 2. నావ 3. రామ 4. రావి

5. పాలు 6. వాడి 7. దారి 8. పార

9. నార 10. జాడ

ఇ) 1. పాచి 2. పాయ 3. పాక 4. పాప

5. పాత 6. పాలు 7. పాము 8. పాడి

9. పాట 10. పార

ఈ)

| | | |
|---|---|---|
| 1) కిటికి | కూర | (5) |
| 2) ఆవు | పండు | (4) |
| 3) కాకర | పాలు | (2) |
| 4) జామ | కాయ | (3) |
| 5) ఆకు | తలుపు | (1) |

ఉ) 1) చదర, చాప, చిలిపి, చీమ

2) నగ, నావ, నింగి, నీరు,

3) పలక, పాపాయి, పిలుపు, పీట

4) మడమ, మామ, మిరప, మీగడ

5) యశము, యాచన, మిఠాయి, యావి

## పేజీ -41,42

ఆ) 1. కుడి 2. చురుకు 3. రుజువు 4. జులుము

5. పులుపు 6. కూతురు 7. కిటుకు 8. బుడుగు

ఇ) 1. కూతురు 2. గూడు 3. జూలు 4. నూరు

5. దూరము 6. పూలు 7. తూనీగ 8. మూడు

**ఈ)** 1. పురుగు 2. కులుకు 3. నురుగు 4. గురువు

5. తురుము 6. కుజుడు

**ఉ)** 1. మూడు 2. కూడు 3. గూడు 4. చూడు

5. పూడు

**ఊ)** 1. మూడు 2. కూజా 3. తూకం 4. దూడ

5. సూది 6. బూర

**ఋ)** 1. గృహము 2. వృక్షము

3. మృదంగం 4. మృదుల

**పేజీ -49**

**ఈ)** గెల, చేప, చెరకు, కుందేలు, తాబేలు, టెంకాయ, సైకిలు, రైలు

**ఉ)**
1) అరటిగెల
2) వరి పైరు
3) చెరకు రసం
4) తెలుపు రంగు
5) సైకిలు చైను
6) జేబు దొంగ
7) మైలు దూరం
8) పులి వేట

**పేజీ -51**

**అ)**
2) రెండు విమానాలు
3) మూడు బుడగలు
4) నాలుగు చేపలు
5) ఐదు సైకిళ్ళు
6) ఆరు చీమలు
7) ఏడు కాకరకాయలు
8) ఎనిమిది సీసాలు
9) తొమ్మిది చిలుకలు
10) పది గులాబీలు

## పేజీ - 57

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఈ) | 1. | <u>కొంగ</u> | 2. | <u>కోడి</u> | 3. | <u>గౌను</u> |
| | 4. | <u>బొంగరం</u> | 5. | <u>దోమలు</u> | 6. | <u>మేక</u> |
| ఉ) | 1. | చేప | 2. | వడ | 3. | చేను |
| | 4. | రైలు | 5. | రైతు | 6. | పాలు |
| | 7. | గోపాలు | 8. | గోడ | 9. | పలుగు |
| | 10. | పాప | 11. | పాక | 12. | గోవు |
| | 13. | కలుగు | 14. | కలువ | 15. | పావడ |
| | 16. | రైక | 17. | వలువ | 18. | చేటు |
| | 19. | చేలు | 20. | కడవ | | |

## పేజీ - 60

**ప్రశ్నలు – జవాబులు.**

1. పై కథలో ఇవ్వబడిన బొమ్మలు ఏవి?

జ. చీమ, పావురం, ఆకు.

2. చీమ ఎందులో పడింది.

జ. చీమ నీటిలో పడింది.

3. చీమను ఎవరు చూశారు ?

జ. పావురం చీమను చూసింది.

4. చీమను రక్షించుటకు పావురం ఏమిచేసింది ?

జ. చీమను రక్షించుటకు పావురం ఒక ఆకును నీటిలో వేసింది.

5. చీమ ఎందుకు సంతోషించింది ?

జ. పావురం తనను రక్షించినందుకు చీమ సంతోషించింది.

## పేజీ - 61,62,63

అ) 1. టమాట 2. వంకాయ 3. బెండకాయ

4. కాకరకాయ 5. సొరకాయ (లేదా) ఆనపకాయ

6. మిరపకాయ 7. బీరకాయ 8. దోసకాయ

ఆ) 1. మామిడి పండు 2. జామ పండు 3. యాపిల్ పండు

4. అరటిపండు 5. సపోటా పండు 6. సీతాఫలము

7. కమలాపండు 8. అనాసపండు

ఇ)

| మూడక్షరాలపదాలు | నాలుగక్షరాలపదాలు | ఐదక్షరాలపదాలు |
|---|---|---|
| గడప | పరపదం | నందన వనం |
| పడవ | తలగడ | హంస నడక |
| చరణం | వరగజం | కర కమలం |
| చరఖ | అలమర | గరళ కంఠం |

ఈ) 1. కమల 6. జలజ 11. తరళ

2. సమంత 7. సంజన

3. వనజ 8. రమ

4. సరళ 9. వసంత

5. అంజన 10. కళ

# సాధన తెలుగు - 2

## పేజీ - 4

I)

| రెండక్షరాల పదాలు | మూడక్షరాలపదాలు | నాలుగక్షరాలపదాలు |
|---|---|---|
| 2. ఆట | 2. అరక | 2. ఉషనగ |
| 3. ఇల | 3. అలక | 3. ఒకబూక |
| 4. ఈగ | 4. కమల | 4. రమ ఊహ |
| 5. కథ | 5. గడప | 5. తలగడ |

## పేజీ - 6,7

IV) **బొమ్మలకు బదులుగా పదాలతో వాక్యాలు రాయండి.**

1. పలక మీద బలపంతో రాయాలి.
2. నాకు మామిడిపండు కావాలి.
3. మా ఇంటిలో ఆరు కిటికీలు గలవు.
4. ఈ గులాబీ పూలు మా తోటలోవి.
5. కాకి గూడు.

VI) **మొదటి అక్షరానికి ' ై ' చేర్చిరాయండి.**

1. టైరు 2. సైకిలు 3. జైలు
4. తైలం 5. దైవం 6. రైలు

VII) **క్రింది అక్షరాలను కలుపుతూ పదాలు రాయండి.**

1. గౌను 2. గౌరి 3. గౌతమి 4. గౌరవము

VIII) **క్రింది గుణింతములు రాయండి.**

1. క కా కి కీ కు కూ కృ కౄ కె కే కై కొ కో కౌ కం కః
2. ప పా పి పీ పు పూ పృ పౄ పె పే పై పొ పో పౌ పం పః
3. స సా సి సీ సు సూ సృ సౄ సె సే సై సొ సో సౌ సం సః
4. మ మా మి మీ ము మూ మృ మౄ మె మే మై మొ మో మౌ మం మః
5. య యా యి యీ యు యూ యృ యౄ యె యే యై యొ యో యౌ యం యః

## పేజీ - 12

**క్రింది పొడుపు కథలోని 'క' ఒత్తుతో వచ్చిన గుణింతాక్షరమును '◯'తో గుర్తించండి.**

ట(క్కు) ట(క్కు) తళు(క్కు)

చూచుటకెంత ని(క్కు)

జారిపడితే పుటు(క్కు)

అది ఏమి? కళ్ళజోడు

## పేజీ - 13

**క్రింది ఖాళీలను సరియైన ద్విత్వాక్షరముతో పూరించుము. (గ్గు , గ్గ )**

| | | | |
|---|---|---|---|
| 1. | ముగ్గుల పోటీ | 2. | గులాబి మొగ్గ |
| 3. | పాలబుగ్గ | 4. | దగ్గర దారి |
| 5. | బొగ్గుల కుంపటి | | |

## పేజీ - 14

**క్రింది గేయం చదివి 'చ' ఒత్తుతో వచ్చిన గుణింతాక్షరములను గీత గీసి గుర్తించండి.**

చుక్ చుక్ రైలు వచ్చిందండి !

మా తాత అందులోన వచ్చె నండి !

మా కోసం తెచ్చేనండి ఒక టి.వి!

వచ్చాయండి ఆట పాటలు అందులోన!

నేర్చామండి వాటిని మేము ఎంతో బాగా!

## పేజీ - 15

**క్రింది పేరాలోని 'జ్జ' ఒత్తు పదాలు '○' తో గుర్తించండి.**

బుజ్జిపాప గజ్జెలతో అక్క దగ్గరికి వచ్చి,
కజ్జికాయ తిని, మిర్చి బజ్జి తినే సరికి కారం పెట్టింది.
వెంటనే మజ్జిగ తాగి సజ్జలోని పూలు తీసుకుంది.

## పేజీ-16

**క్రింది గేయం చదివి 'ట్ట' ఒత్తు పదాలు రాయండి.**

1. చిట్టి చిట్టి
2. చెట్టు
3. పుట్ట
4. కట్టి
5. పట్టు బట్టలు
6. కట్ట బెట్టిరి

## పేజీ -17,18

I) **క్రింది పదాలలో గీత గీసిన అక్షరానికి అదే అక్షరపు ఒత్తు చేర్చి రాయండి.**

1. బొక్కెన
2. సగ్గు బియ్యం
3. తాతదగ్గు
4. మిరపకాయబజ్జీ
5. పుచ్చకాయ
6. పట్టు బట్టలు

II) **క్రింది బొమ్మలు చూసి పేర్లు రాయండి.**

1. జట్కాబండి
2. అగ్గి పెట్టె
3. బుజ్జిమేక
4. కుర్చీ
5. చిక్కుడుకాయ

III) **జతపరచుము.**

| | | |
|---|---|---|
| 1. మామిడి | నక్క | ( 5 ) |
| 2. కుచ్చుల | గజ్జెలు | ( 4 ) |
| 3. పూల | టోపీ | ( 2 ) |
| 4. వెండి | సజ్జ | ( 3 ) |
| 5. టక్కరి | చెట్టు | ( 1 ) |

V) **సరియైన సంయుక్తాక్షరముతో ఖాళీలను పూరింపుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | డాక్టరు | 5. | ఖడ్గము |
| 2. | మిర్చిబజ్జీ | 6. | జట్కాబండి |
| 3. | ఖర్జూరపండు | 7. | అష్టమి |
| 4. | సర్కసు | 8. | మార్గము |

VI) **క్రింది పదాలను సరిచేసి రాయుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | పొట్టేలు | 2. | ముగ్గులు |
| 3. | పుచ్చకాయ | 4. | చక్కెర |

**పేజీ - 20**

**క్రింది గేయం చదివి 'ద్విత్వాక్షరములను' గీతగీసి గుర్తించండి.**

లడ్డు లడ్డు లడ్డు !
తీయ తీయని మిఠాయి లడ్డు
బందరు లడ్డు, బూంది లడ్డు
తిరుపతి లడ్డు, కాజు లడ్డు
పిల్లలు, పిడుగులు రారండి
ఆనందంగా తిన రండి !

**పేజీ - 21**

**క్రింది అక్షరాలను కలుపుతూ పదాలు రాయండి.**

1. పత్తి  2. కత్తి  3. సుత్తి
4. ఒత్తి  5. గుత్తి  6. నత్తి

**పేజీ - 22**

I) **'ద్దు' చివరి అక్షరంగా వచ్చేటట్లు ఐదు పదాలు రాయండి.**

1. పొద్దు  2. ఒద్దు  3. దుద్దు
4. హద్దు  5. ఎద్దు

## పేజీ - 23

**క్రింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| 1. అన్న | 2. నాన్న | 3. పెన్న |
| 4. వెన్న | 5. సన్న | 6. చిన్న |
| 7. కన్న | | |

## పేజీ - 24

I) **క్రింది పదాలను సరిచేసి వ్రాయుము.**

| | | |
|---|---|---|
| 1. దుప్పటి | 2. ఉప్పు | 3. డప్పులమోత |
| 4. చెప్పులు | 5. కుప్పెలు | 6. తప్పెట |

## పేజీ - 25

I) **క్రింది పేరా చదివి 'బ్బ' తో వచ్చిన పదాలను గీతగీసి గుర్తించండి.**

సుబ్బన్న తన కొడుకును పిలిచి డబ్బాలోని డబ్బులు ఇచ్చాడు. కొట్టుకు వెళ్ళి ఒక సబ్బు పెట్టె, రెండు కొబ్బరి కాయలు, మూడు రబ్బరు బంతులు కొని తీసుకు రమ్మని చెప్పాడు.

## పేజీ - 27

**క్రింది అక్షరాలకు ' మ్మ ' చేర్చి రాస్తే మన ఇంట్లో ఉండే వాళ్ళు వస్తారు.**

| | | |
|---|---|---|
| 1. అమ్మ | 2. నానమ్మ | 3. మామ్మ |
| 4. బామ్మ | 5. తాతమ్మ | 6. పెద్దమ్మ |
| 7. అమ్మమ్మ | 8. చిన్నమ్మ | |

## పేజీ - 28

I) **క్రింది పొడుపు కథలోని ' య్య ' ఒత్తు పదాలు గీతగీసి గుర్తించండి.**

చెయ్యని కుండ
పొయ్యని నీరు
వెయ్యని సున్నం
తియ్యగా నుండు
అది ఏమి?      టెంకాయ

II) **'వ్య' చివరి అక్షరంగా వచ్చేటట్లు ఐదుగురు అమ్మాయిల పేర్లు రాయండి.**

1. నవ్య 2. కావ్య 3. దివ్య 4. భవ్య
5. శ్రావ్య

**పేజీ -30**

**క్రింది పొడుపు కథను చదవండి. 'ల్ల' ఒత్తు పదాలను గీతగీసి గుర్తించండి.**

తెల్లని పొలంలో
నల్లని విత్తనాలు
చేత్తో చల్లుతారు
నోటితో ఏరుతారు!
ఏమిటవి? అక్షరాలు

**పేజీ - 31**

**క్రింది పదాలకు సరియైన చోట '్వ' చేర్చి రాయండి. 'ద్విత్వాక్షరము' ను గీతగీసి గుర్తించుము.**

1. గవ్వల ఆట
2. ముసిముసి నవ్వు
3. మువ్వల సవ్వడి
4. వేడిబువ్వ
5. నువ్వుల నూనె
6. ఉప్మారవ్వ
7. గులాబి పువ్వు
8. నల్ల దువ్వెన

**పేజీ -33**

II) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | జంతు | దర్శనము | ( 5 ) |
| 2. | తామర | దర్శిని | ( 4 ) |
| 3. | వర్ష | పుష్పము | ( 2 ) |
| 4. | దూర | ఋతువు | ( 3 ) |
| 5. | దైవ | ప్రదర్శనశాల | ( 1 ) |

## పేజీ - 34

**క్రింది గీత గీసిన అక్షరముల క్రింద ‘స’ ఒత్తు నుంచి చదువుము, వ్రాయుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | పె ద్ద మ న స్సు | 2. | చి న్న వ య స్సు |
| 3. | శి వ ధ ను స్సు | 4. | కొ ల్లే టి స ర స్సు |
| 5. | ఋ షు ల త ప స్సు | | |

## పేజీ - 36

I) **క్రింది ఖాళీలను సరియైన ద్విత్వాక్షరముతో పూరించి పదాలను చదువుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | వేడి నీళ్ళు | 6 | కాలిగోళ్ళు . |
| 2. | తలుపు గొళ్ళెము | 7. | వెండిపళ్ళెము |
| 3. | కళ్ళజోడు | 8. | పునాది రాళ్ళు |
| 4. | పెళ్ళికూతురు | 9. | రూపాయి బిళ్ళ |
| 5. | గళ్ళ చొక్కా | 10. | గులాబి ముళ్ళు |

II) **క్రింది పదాలను చదివి ‘ద్విత్వాక్షర’ పదములను, ‘సంయుక్తాక్షర’ పదములను వేరు చేసి రాయండి.**

| ద్విత్వాక్షర పదాలు | | సంయుక్తాక్షరపదాలు | |
|---|---|---|---|
| 1. | చిట్టెలుక | 1. | కృష్ణుడు |
| 2. | గజ్జెలు | 2. | పుస్తకం |
| 3. | కప్ప | 3. | బల్బు |
| 4 | అన్నము | 4. | రాత్రి |
| 5 | చుక్కలు | 5. | పర్వతం |
| 6. | గద్ద | 6. | చక్రము |

## నా దినచర్య పేజీ - 37,38

**క్రింది వాక్యాలను చదివి మీరూ రోజూ చేసే పనులను సరైన క్రమంలో రాయండి.**

1. నేను పొద్దున్నే నిద్ర లేస్తాను.
2. చకచకా పళ్ళు తోముకుంటాను.
3. వెంటనే పాలు తాగుతాను.
4. గబగబా స్నానం చేస్తాను.
5. ఉతికిన బట్టలు వేసుకుంటాను.
6. చక్కగా తల దువ్వుకుంటాను.
7. అమ్మ పెట్టిన దోసెలు ఇష్టంగా తింటాను.
8. ఉత్సాహంగా బడికి వెడతాను.

I) **ప్రశ్న - జవాబులు.**

1. దినచర్య అనగా రోజూ చేసేపని.
2. నేను నిద్ర లేచిన తరువాత పళ్ళు తోముకుంటాను.
3. నేను స్నానం చేసిన తరువాత ఉతికిన బట్టలు వేసుకొంటాను.

II) **ఖాళీలు పూరించుట.**

1. పొద్దున్నే <u>నిద్ర</u> లేస్తాను.
2. గబగబా <u>స్నానం</u> చేస్తాను.
3. దోసెలు <u>ఇష్టం</u>గా తింటాను.
4. దినచర్య అనగా <u>రోజూ చేసేపని.</u>

## పిల్లులు - కోతి (పేజీ - 40)

I) **ప్రశ్న - జవాబులు.**

1. పిల్లులు ఒక పాత ఇంట్లో వుండేవి.
2. పిల్లులకు ఒక రొట్టె దొరికింది.
3. పిల్లులు న్యాయం కోసం ఒక కోతి వద్దకు వెళ్ళాయి.
4. కోతి రొట్టె ముక్కలను ఒక త్రాసుతో తూచింది.
5. చివరికి రొట్టెముక్కలను కోతి తినేసింది.
6. ఈ కథలోని నీతి ఏమనగా పోరునష్టం - పొందులాభం మరియు కలిసి వుంటే కలదు సుఖం.

II) **ఖాళీలు పూరింపుము.**

1. కోతి త్రాసుతో తూచింది.
2. పిల్లులు ఏడుస్తూ వెళ్ళిపోయాయి.
3. పోరు నష్టం పొందు లాభం.

IV) **త్రాసుతో తూచే వస్తువులు.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | కూరగాయలు | 2. | బియ్యం | 3. | గోధుమలు |
| 4. | పప్పులు | 5. | పంచదార | 6. | వెండి |
| 7. | బంగారం | 8. | ఇనుము | 9. | ఇత్తడి |

## తెలుసుకుందాం! (పేజీ - 45)

I) **ప్రశ్న - జవాబులు.**

1. సంవత్సరమునకు పన్నెండు నెలలు.
2. మాసము అనగా నెల అని అర్థం.
3. చైత్రమాసం తరువాత వచ్చేమాసం వైశాఖ మాసం.
4. భాద్రపద మాసముకు ముందువచ్చేనెల శ్రావణం.
5. తెలుగు నెలల్లో చివరి నెల ఫాల్గుణమాసం.

II) **క్రింది మాసముల పేర్లు సరిచేసి వ్రాయుము.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | శ్రావణం | 2. | మార్గశిరం | 3. | జ్యేష్ఠం |
| 4. | కార్తీకం | 5. | పుష్యం | 6. | మాఘం |

III) **ఖాళీలు.**

1. ఆషాఢం, ఆశ్వయుజం
2. మాఘము, మార్గశిరం

IV) **క్రింది పండుగల పేర్లను దేవుళ్ళ పేర్లతో జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | వినాయకచవితి | శ్రీరాముడు | ( 6 ) |
| 2. | క్రిస్మస్ | దుర్గాదేవి | ( 5 ) |
| 3. | కృష్ణాష్టమి | అల్లా | ( 4 ) |
| 4. | రంజాన్ | శ్రీకృష్ణుడు | ( 3 ) |
| 5. | దసరా | జీసస్ క్రీస్తు | ( 2 ) |
| 6. | శ్రీరామనవమి | వినాయకుడు | ( 1 ) |

## తెలివైన కొంగ (పేజీ - 48)

III) **క్రింది వాక్యాలను తప్పు లేక ఒప్పుగా గుర్తించుము.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఒప్పు | 2. | తప్పు | 3. | ఒప్పు |
| 4. | ఒప్పు | 5. | ఒప్పు | 6. | తప్పు |

IV) **ప్రశ్న - జవాబులు.**

1. నక్క గొంతులో ఒక ఎముక గుచ్చుకొన్నది.
2. నక్క బాధను చూసిన కొంగ తన పొడవైన ముక్కుతో కొంగ గొంతులోని ఎముకను తీసివేసింది.
3. నక్క కొంగను విందుకు పిలిచింది.
4. కొంగ పాయసాన్ని రెండు కూజాల్లో పోసి ఒక బల్లపై వుంచింది.

## మేమెవరో చెప్పుకోండి (పేజీ - 50)

1. సూర్యుడు 2. చంద్రుడు 3. భూమి

## ఆకతాయి రంగన్న (పేజీ - 53)

I) **ప్రశ్న - జవాబులు.**

1. ధర్మయ్య రామాపురం అనే ఊరిలో వుండేవాడు.
2. ధర్మయ్య కొడుకు పేరు రంగన్న.
3. ధర్మయ్య తన కొడుకుని గొఱ్ఱెలను కాయడానికి తన పొలం దగ్గరున్న చిన్న అడవిలోకి పంపేవాడు.
4. రంగడు అబద్ధం చెబుతున్నాడని భావించిన ధర్మయ్య నిజంగా పులి వచ్చినప్పుడు రంగడిని రక్షించడానికి వెళ్ళలేదు.
5. ఈ కథలోని నీతి ఏమనగా సరదాకి కూడా అబద్ధం చెప్పరాదు. అంతే కాదు ఎప్పుడూ అబద్ధాలు చెప్పేవాడు నిజం చెప్పినా ఎవరు నమ్మరు.

**ఖాళీలు పూరించుట.**

1. రామాపురం అనే ఊరిలో ధర్మయ్య అనే రైతు ఉండేవాడు.
2. గొర్రెలను మేపే చోటికి పులి వస్తోంది.
3. ధర్మయ్య కొడుకు పేరు రంగన్న
4. రంగడు అబద్ధం చెబుతున్నాడని అనుకొని ఎవ్వరూ అటువెళ్ళలేదు.
5. రంగడు ఆ రోజు నుండి అబద్ధం చెప్పడం మానేశాడు.

## వృత్తులు (పేజీ - 54)

| | | | |
|---|---|---|---|
| 1. | రైతు | – | రైతు పొలమును దున్నును. |
| 2. | మేదరి | – | మేదరి బుట్టలు అల్లును. |
| 3. | డాక్టరు | – | డాక్టరు మందులు ఇచ్చును. |
| 4. | ఉపాధ్యాయుడు | – | ఉపాధ్యాయుడు పాఠం చెప్పును. |
| 5. | వడ్రంగి | – | వడ్రంగి చెక్క పనులను చేయును. |
| 6. | కుమ్మరి | – | కుమ్మరి కుండలు తయారు చేయును. |
| 7. | కంసాలి | – | కంసాలి బంగారు నగలు చేయును. |

## చిత్రం - వ్యాసం (పేజీ - 55)

1. ఇది కొబ్బరి చెట్టు.
2. కొబ్బరి చెట్టునుండి మనకు కొబ్బరి బొండాలు వచ్చును. వీటిలోని నీరు ఎంతో తియ్యగా వుండును.
3. కొబ్బరి బొండాల నుండి కొబ్బరికాయలు, వాటిలోనుండి కొబ్బరి వచ్చును.
4. కొబ్బరి నుండి కొబ్బరి నూనె తీసెదరు.
5. కొబ్బరి ఆకులకు గల ఈనెల నుండి చీపుళ్ళు తయారుచేయుదురు.
6. కొబ్బరి పీచుతో తాళ్ళు తయారుచేయుదురు.

## సాధన తెలుగు - 3

### పునశ్చరణ (పేజీ -5,6)

III) క్రింది పదాలకు గీతగీసిన చోట ఒత్తులు చేర్చి చదువుతూ వ్రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. | చెరకుముక్క | 8. | వెన్నముద్ద |
| 2. | అగ్గిపెట్టె | 9. | అరటిదొప్ప |
| 3. | పిచ్చుక పిల్ల | 10. | నీలిమబ్బులు |
| 4. | గజ్జెల గుర్రం | 11. | గులాబికొమ్మ |
| 5. | కొత్తపుస్తకం | 12. | కొయ్య బొమ్మ |
| 6. | రవ్వలడ్డు | 13. | ఎర్ర బస్సు |
| 7. | మద్దిచెట్టు | 14. | వెండి పళ్ళెం |

IV)

| | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షరపదాలు |
|---|---|---|
| 1. | వెన్నముద్ద | వాణిజ్యము |
| 2. | కప్పము | తీర్పు |
| 3. | అత్త | రాట్నము |
| 4. | బియ్యము | కర్త |
| 5. | అక్క | అర్కుడు |

### శత్రువుతో స్నేహం (పేజీ -9,10,11)

II) **వచనాలు.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఎ. | 2. | ఎలుకలు | 5. | బూరెలు | 8. | శత్రువులు |
| | 3. | రోజులు | 6. | పప్పులు | | |
| | 4. | గారెలు | 7. | కూరలు | | |
| బి. | 2. | తల్లులు | 3. | గదులు | 4. | నల్లులు |
| | 5. | బల్లులు | | | | |

IV) **సంబంధం లేని పదాలను బ్రాకెట్లో రాయండి.**

1. ఆవు 2. కందిపప్పు 3. కాకరకాయ

4. అన్నం 5. గారె

V) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. ఎలుక ఇంటివాళ్ళ వంట ఇంటిలో నుండి ఎత్తుకువచ్చిన అన్నం, కూరలు, గారెలు, చక్కిలాలు, బూరెలు మొదలైనవి చాటుగా తినేది.
2. రకరకాలైన చిరుతిళ్ళను తింటున్న ఎలుకను చూస్తే పిల్లికి కోపం వచ్చేది.
3. పిల్లిని విందుకు పిలిచిన ఎలుక దానికి స్వాగతం పలికి, ఒక పీటమీద కూర్చోబెట్టి అన్నం, కూరలు లడ్డూలు పళ్ళెంలో వడ్డించింది.
4. విందుకు వచ్చిన పిల్లి అక్కడే తిరుగుతున్న ఎలుక తమ్ముడైన చిన్న చుంచును చూసి దాన్ని తినాలనుకుంది. సమయం చూసి ఒక్కసారిగా దానిపై దూకి ఆ చుంచు గొంతును పట్టుకొంది.
5. ఈ కథలోని నీతి ఏమనగా శత్రువుతో స్నేహం ఆపదలను కలిగిస్తుంది.

VI) **ఈ పాఠంలో వచ్చిన ఆహారపదార్థాల పేర్లు రాయండి.**

1. అన్నం 2. కూరలు 3. గారెలు

4. చక్కిలాలు 5. బూరెలు 6. జీడిపప్పు

7. లడ్డూలు 8. పళ్ళు

VII) **సృజనాత్మకత.**

అ. పిల్లి

**ఆ. క్రింది బొమ్మలను చూసి వాటికి గల పోలికలు, తేడాలు రాయండి.**

| **పోలికలు** | | **తేడాలు** | |
|---|---|---|---|
| 1. | పిల్లికి, పులికి తోకవుండును. | 1. | పిల్లి పెంపుడు జంతువు. పులి క్రూర జంతువు. |
| 2. | నాలుగు కాళ్ళు వుండును. | | |
| 3. | రెండు కళ్ళు వుండును. | 2. | పిల్లి పాలు తాగును. ఎలుకలను తినును. పులి అడవిలోని జంతువులను వేటాడి చంపితినును. |
| 4. | ఒక ముక్కు, నోరు వుండును. | 3. | పిల్లి మ్యావ్, మ్యావ్ అనును. పులి గాండ్రించును. |
| 5. | చారలు లేక మచ్చలు వుండును | 4. | పులి అడవిలో నివసించును. పిల్లి ఇళ్ళల్లో నివసించును. |

## ఏదిమేలు (పేజీ -12)

I) **పై పాటను చదివి క్రింది ఖాళీలను పూరించండి.**

1 మహలక్ష్మి నివసించు మా గడప మేలు.

2. పండితులు కూర్చొనెడు మా అరుగు మేలు.

3. మంచి వారున్నట్టి మా వీధి మేలు.

4. పాడిపంటలు గల మా ఊరు మేలు.

## తిథులు (పేజీ - 15,16)

IV) **క్రింది ప్రశ్నలకు ఒకే మాటలో జవాబులు రాయండి.**

1. పాడ్యమి.
2. అమావాస్య.
3. పాడ్యమి.
4. పౌర్ణమి.
5. 15.

V) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. నెలకు ముప్పై రోజులు.

2 పక్షము అనగా 15 రోజులు అని అర్థం.

3. నెలకు రెండు పక్షములు.

VI) **15, 30, 7, 12, 24 ఈ అంకెలు చదివి సరియైన సంఖ్యతో ఖాళీలను పూరించుము.**

1) 30 2) 15 3) 7

4) 12 5) 24

VII) **తెలుగు క్యాలెండర్ సహాయంతో ఈ క్రింది పండుగలు ఎప్పుడు వస్తాయో చెప్పే పట్టికను పూర్తి చేయండి.**

| | పండుగ పేరు | మాసం | పక్షం | తిథి |
|---|---|---|---|---|
| 1. | ఉగాది | చైత్రమాసం | శుక్లపక్షం | పాడ్యమి |
| 2. | విజయదశమి | ఆశ్వయుజమాసం | శుక్లపక్షం | దశమి |
| 3. | కృష్ణాష్టమి | శ్రావణమాసం | బహుళపక్షం | అష్టమి |
| 4. | వినాయకచవితి | భాద్రపదమాసం | శుక్లపక్షం | చవితి |
| 5. | సంక్రాంతి | పుష్యమాసం | శుక్లపక్షం | – |

## మనజెండా (పేజీ - 20)

**క్రింది వాక్యములు చదివి క్రమ పద్ధతిలో మరల వ్రాయండి.**

1. ఇది మన జాతీయ జెండా.
2. మన జెండాలో మూడు రంగులు వుండును. అవి కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు.
3. జెండాలోని తెలుపు రంగు మధ్యలో ఒక చక్రం వుంటుంది.
4. దీనిని ఆశోక ధర్మచక్రం అంటారు.
5. ఈ ధర్మచక్రం నీలరంగులో వుంటుంది.
6. మా బడిలో ఆగష్టు 15వ తేదీనాడు మరియు జనవరి 26వ తేదీనాడు జెండాను ఎగురవేస్తారు.
7. అప్పుడు మేము జెండాకు వందనం చేస్తాము.
8. ఆ రోజున మాకు మిఠాయిలు పంచిపెడతారు.

## మనజాతిపిత (పేజీ -22,23,24)

I) **క్రింది పదాలను అర్థాలతో జతపరచండి. విడిగా రాయండి.**

| | | | |
|---|---|---|---|
| అ. | జన్మించు | = | పుట్టు |
| ఆ. | మహనీయుడు | = | గొప్పవాడు |
| ఇ. | అహింస | = | హింసించకుండుట |
| ఈ. | స్వాతంత్ర్యం | = | స్వేచ్ఛ |
| ఉ. | పిత | = | తండ్రి |

II) **క్రింది ఏకవచనాలకు "లు" చేర్చి బహువచన పదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| 1. ప్రశ్నలు | 2. వస్తువులు | 3. జవాబులు |
| 4. కథలు | 5. మార్గములు | 6. బట్టలు |

III) **క్రింది వాక్యాలలో గీతగీసిన పదాలకు సరియైన వ్యతిరేక పదాన్ని గుర్తించండి, రాయండి.**

2. పూర్తి × అసంపూర్తి
3. సత్యం × అసత్యం
4. అవసరం × అనవసరం
5. ధైర్యం × అధైర్యం

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. గాంధీజీ పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ.
2. గాంధీజీ 1869, అక్టోబరు 2వ తేదీన గుజరాత్‌లోని పోర్ బందర్‌లో జన్మించాడు.
3. గాంధీజీకి ఇష్టమైన కథలు శ్రవణ కుమారుని కథ మరియు సత్యహరిశ్చంద్రుని కథ.
4. ఆత్మవిశ్వాసం, సత్యం, అహింస, ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణ మొదలైనవి గాంధీజీలో గొప్పగుణములు.

VI) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | గాంధీ జయంతి | ఏప్రిల్ 14 | ( 5 ) |
| 2. | స్వాతంత్ర్యదినోత్సవం | సెప్టెంబర్ 5 | ( 4 ) |
| 3. | బాలల దినోత్సవం | ఆగష్టు 15 | ( 2 ) |
| 4. | ఉపాధ్యాయని దినోత్సవం | నవంబర్ 14 | ( 3 ) |
| 5. | అంబేద్కర్‌జయంతి | అక్టోబర్ 2 | ( 1 ) |

VIII) **గాంధీజీ తన పనులు తనే చేసుకునే వారని చదివారుకదా ! మీరు ఏయే పనులు సొంతంగా చేసుకోగలరో రాయండి.**

2. స్నానం చెయ్యడం
3. తలదువ్వుకోవటం
4. చదువుకోవటం
5. వ్రాసుకోవటం

## వేమన పద్యాలు (పేజీ – 27)

I) **ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. తినగా తినగా వేప చిగురు కూడా తియ్యగా వుంటుంది.
2. కోపం వలన ఎంత గొప్పవానికైనను మర్యాద తగ్గిపోతుంది. మనిషికి బాధలు కలుగుతాయి.
3. తల్లి దండ్రుల మీద దయలేని కొడుకు పుట్టరాదు.

## దసరాపండుగ (పేజీ – 31)

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దసరా పండుగ తెలుగు నెలల ప్రకారం ఆశ్వయుజ మాసంలో వస్తుంది. ఈ పండుగను తొమ్మిది రోజులు జరుపుకొంటారు.
2. పూర్వ కాలంలో దుష్టులైన భండాసురుడు, మహిషాసురుడు మొదలగు రాక్షసులు దేవతలను, ప్రజలను అనేక బాధలు పెట్టేవారు. అందుచేత వారు జగన్మాతను ప్రార్థింపగా ఆమె వచ్చి ఆ రాక్షసులను సంహరించింది. అందుచేత దసరా పండుగను జరుపుకొనుట ప్రారంభమైనదని ఒక కథ చెబుతారు.

3. దసరాపండుగలో ముఖ్యమైన పండుగ రోజులు మూడు అవి దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి.

4. తెలంగాణా ప్రాంతంలో ఈ దసరా పండుగను బతుకమ్మ పండుగ పేరుతో ఘనంగా జరుపుకొంటారు. ఈ పండుగను మహాలయ అమావాస్య నుండి విజయ దశమి వరకు జరుపుకొంటారు.

5. గౌరీ దేవిని పూజించటం వలన సంపదలు, ఆరోగ్యం, ఆయుర్దాయం కలుగుతాయి.

## కొంటె కిష్టి (పేజీ - 34)

**I) క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. రామ చిలుక జామచెట్టు కొమ్మమీద కూర్చున్నది.
2. రామచిలుక జామకాయ తినుచున్నది.
3. కొంటెకిష్ఠి రామచిలుకను చూసి కొక్కిరించి దానిపైకి ఒక మట్టిగడ్డను విసిరికొట్టెను.
4. రామచిలుక ఒక జామకాయను కిష్టిగాడి నెత్తిమీదకి విసిరి కొట్టింది.
5. పక్షులను మనం ప్రేమతో చూడాలి.

**II) చెట్ల మీద మీరు చూసే 5 పక్షుల పేర్లు వ్రాయండి.**

1. కాకి
2. చిలుక
3. పావురం
4. కోయిల
5. పిచ్చుక

## ఐకమత్యం (పేజీ - 36)

III) **ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. బోయవాడు పక్షులను పట్టుకొనుటకు అడవికి వెళ్ళాడు.
2. బోయవాడు పక్షులను పట్టుకొనుటకు అడవిలో ఒక చోట కొన్ని నూకలు చల్లి వలను పెట్టాడు.
3. పావురాలు నూకలు తినటానికి వచ్చి వలలో చిక్కుకొన్నాయి.
4. పావురాల మిత్రుడైన ఎలుక వలను కొరికి పావురాలను వల నుండి విడిపించింది.
5. పావురాల రాజు తోటిపావురాలతో అందరు ఐకమత్యంతో కలిసివుంటే ఎంతో కష్టమైన పనిని కూడా సాధించగలము అని చెప్పాడు.

IV) **వలతో పట్టే జంతువులు, పక్షులు మొదలైన వాటి పేర్లు రాయండి.**

| | జంతువులు | | పక్షులు |
|---|---|---|---|
| 1. | పులి | 1. | నెమళ్ళు |
| 2. | సింహం | 2. | పావురాలు |
| 3. | ఎలుగుబంటి | 3. | గద్దలు |
| 4. | లేడి | 4. | మైనాలు |
| 5. | ముళ్ళపంది | 5. | కోయిలలు |

## సర్వనామము (పేజీ - 37)

I) **క్రింది వాక్యాలలోని సర్వనామ పదములను గీతగీసి గుర్తించండి.**

1. హరిత, <u>నేను</u> స్నేహితులం. <u>మేము</u> సినిమాకు వెళ్ళాము.
2. టపాకాయలు తడిసిపోయాయి. <u>వాటిని</u> ఎండలో పెట్టాలి.
3. <u>ఆ</u> ఎరుపు రంగు చొక్కా గోపీది. కాని <u>వాడికి</u> <u>అది</u> ఇష్టం లేదు.
4. <u>మీరు</u> <u>ఎక్కడి</u> నుండి వచ్చారు? <u>మీకు</u> ఏం కావాలి?

## తెలివిగల మంత్రి (పేజీ - 41)

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. అక్బర్ పాదుషా ఢిల్లీ నగరానికి రాజు.
2. అక్బర్ యొక్క మంత్రి పేరు బీర్బల్. ఆయన చాలా తెలివిగలవాడు.
3. "ఆకాశంలో వున్న నక్షత్రాల సంఖ్య ఎంత ?" అని అక్బర్‌కు సందేహం వచ్చింది.
4. ఆకాశంలోని నక్షత్రాలను సులువుగా లెక్కపెట్టడానికి వీలుగా ఒకొక్క నక్షత్రానికి ఒకొక్క ఆవగింజను మూటలో వేస్తూ తాను నక్షత్రాలను లెక్కపెట్టానని బీర్బల్ రాజుతో చెప్పాడు.

V) **క్రింది వాక్యాలు చదవండి. పాఠం చదివి వానిని తప్పు ( ✕ ) లేదా ఒప్పు ( ✓ ) గా గుర్తించండి.**

1. ఒప్పు  2. తప్పు  3. ఒప్పు
4. తప్పు  5. తప్పు

VI) **క్రింది జంట పదాలను సరియైన పదాలతో జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | మిలమిల | పాకింది | ( 5 ) |
| 2. | చకచక | ఏడ్చింది | ( 4 ) |
| 3. | గబగబ | మెరిశాయి | ( 1 ) |
| 4. | వలవల | నడిచింది | ( 2 ) |
| 5. | జరజర | తిన్నది | ( 3 ) |

## విరామ చిహ్నాలు (పేజీ - 42)

1. వాక్యాంత బిందువు ( . )

**క్రింది పేరాను చదవండి. సరియైన చోట చుక్క ( . )గుర్తును ఉంచండి.**

నా పేరు ఉమ. నేను రోజా బడికి వెడతాను. నాకు మా బడి అంటే చాలా ఇష్టం. మాబడిలో పాఠాలతో పాటు ఆటలు కూడా బాగా ఆడిస్తారు. పరిశుభ్రత గురించి, ఆరోగ్యాన్ని గురించి ఎంతో బాగా చెబుతారు. వాటికి సంబంధించిన సినిమాలు చూపిస్తారు.

2. కామా ( , )

**క్రింది పేరాను చదివి అవసరమైనచోట కామాను ( , ) ఉంచండి.**

నేను, అక్క, అమ్మ, నాన్న బజారుకి వెళ్ళాము. అక్కడ మేము బట్టలు, బొమ్మలు, మిఠాయి, పళ్ళు కొనుక్కుని ఇంటికి వచ్చాము.

## నీతిసుధ (పేజీ - 44)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. మనము పుస్తకములను పువ్వులవలె మిక్కిలి జాగ్రత్తగా చూడాలి.
2. చదువు కొనుటకు శ్రద్ధ చాల అవసరము.
3. పిల్లలు వెలుగురాకముందె తొందరగా నిద్రలేవాలి.

## బుద్ధిబలం (పేజీ - 47)

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. సింహం ప్రతిరోజు అడవిలోని జంతువులను ఇష్టం వచ్చినట్లుగా చంపి తినేసేది.

2. జంతువులన్నీ సింహంతో "రాజా ! మీరు ఇలా ప్రతిరోజు చాలా జంతువుల్ని చంపి తినేస్తూవుంటే కొన్నాళ్ళకి ఈ అడవిలో మీకు ఆహారం దొరకదు. కాబట్టి ప్రతిరోజు మాలో ఒకరు మీకు ఆహారంగా వస్తారు. అందువల్ల మీకు చాలా కాలం పాటు ఆహారం దొరుకుతుంది. ఆలోచించండి" అని చెప్పాయి.

3. కుందేలు ఎలాగైనా సింహం బారినుండి తప్పించుకొని తన ప్రాణాలు కాపాడుకోవాలని అనుకొంది.

4. కుందేలు మాటలు నమ్మిన సింహం బావిలోకి తొంగి చూసింది. నీళ్ళలో కనిపిస్తున్న తన ప్రతిబింబాన్ని చూసి అదే తన శత్రువైన వేరే సింహంగా భావించి బావిలోకి దూకి నీళ్ళలో మునిగి చనిపోయింది.

5. ఈ కథ వలన కండ బలంకంటె బుద్ధిబలం గొప్పది అనే నీతిని తెలియుచున్నది.

V) **క్రింది జంట పదాలను జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | పకపక | ఏడ్చింది | ( 4 ) |
| 2. | గజగజ | నమిలింది | ( 3 ) |
| 3. | కరకర | వణికింది | ( 2 ) |
| 4. | వలవల | నవ్వింది | ( 1 ) |

## మా పండ్లతోట (పేజీ - 49,50)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. పల్లెటూరిలోని ఇంటివెనుక పండ్లతోట వుంది.

2. తోటలో అరటి, జామ, బొప్పాయి, బత్తాయి, సపోట, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, కమల మొదలైన పళ్ళు గలవు.

3. పండ్లు తినటం వలన శరీరానికి అవసరమైన ఎ, బి, సి, డి, ఇ, విటమిన్లు లభించి మంచి ఆరోగ్యం కలుగుతుంది. జలుబు, జ్వరం మొదలైన అనారోగ్యాలు రావు.

II) **ఈ క్రింది గడులలో కొన్ని పండ్ల పేర్లు దాగున్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | బత్తాయి | 2. | బొప్పాయి | 3. | ద్రాక్ష |
| 4. | కమల | 5. | సీతాఫలం | 6. | ఖర్జూర |
| 7. | సపోట | 8. | తర్బూజా | 9. | నేరేడు |
| 10. | అనాస | 11. | అరటి | 12. | చెర్రి |
| 13. | పుచ్చ | 14. | పనస | 15. | జామ |

III) **పై పండ్లలో మీరు తొక్క తీసి తినే పళ్ళు, తొక్కతో తినే పళ్ళు వేరుచేసి రాయండి.**

**<u>తొక్కతో తినేపళ్ళు</u>**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | రేగుపళ్ళు | 4. | ఖర్జూర | 7. | నేరేడుపళ్ళు |
| 2. | యాపిల్ | 5. | చెర్రి | | |
| 3. | ద్రాక్ష | 6. | జామపళ్ళు | | |

**<u>తొక్కతీసి తినేపళ్ళు</u>**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | మామిడి | 5. | సీతాఫలం | 9. | దానిమ్మ |
| 2. | అరటి | 6. | సపోట | 10. | కమల |
| 3. | బత్తాయి | 7. | అనాస | 11. | పుచ్చ |
| 4. | బొప్పాయి | 8. | పనస | | |

IV) **క్రింది బొమ్మలు చూసి పండ్లతో తయారు చేసే పదార్థముల పేర్లు రాయండి.**

1. పండ్ల రసం (జ్యూస్) 2. జామ్ 3. మామిడి తాండ్ర (జెల్లీ)

V) **మీరు తాగే పండ్ల రసాల పేర్లు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | బత్తాయి రసం | 2. | ద్రాక్ష రసం |
| 3. | మామిడి రసం | 4. | దానిమ్మ రసం |
| 5. | యాపిల్ రసం | 6. | జామపండ్ల రసం |
| 7 | సపోట రసం | 8. | కమల పండ్ల రసం |
| 9. | పుచ్చపండ్ల రసం | | |

## ఋతువులు - కాలాలు (పేజీ - 54)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. ఋతువులు ఆరు. అవి వసంత ఋతువు, గ్రీష్మ ఋతువు, వర్ష ఋతువు, శరదృతువు, హేమంత ఋతువు మరియు శిశిరఋతువు.
2. వసంత ఋతువు వచ్చే మాసములు చైత్ర, వైశాఖ మాసములు.
3. వర్షఋతువులో వానలు బాగా పడాతాయి. నదులు చెరువులు నీళ్ళతో నిండిపిపోతాయి.
4. కాలములు మూడు. అవి ఎండాకాలం, వానా కాలం, చలికాలం.
5. శరదృతువులో దసరా, దీపావళి పండుగలు వస్తాయి.

II) **ఖాళీలు పూరించండి.**

1. చలి కాలంలో ఉన్ని బట్టలు ధరిస్తారు.
2. ఉగాది పండగ వచ్చేయి ఋతువు వసంత ఋతువు.
3. శ్రావణ, భాద్రపద మాసాల్లో కన్పించే ఋతువు వర్ష ఋతువు
4. గ్రీష్మ ఋతువులో వచ్చే పళ్ళు మామిడి పళ్ళు
5. సంక్రాంతి పండుగకు ఇళ్ళముందు ముగ్గులు వేస్తారు.

III) **ఎండాకాలంలో మనం తీసుకునే ఆహార పానీయాలను, పండ్లను '◯'తో గుర్తించండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | వేడినీళ్ళు | 5. | (పుచ్చ కాయలు) | 9. | (తరిబూజ పళ్ళు) |
| 2. | (ఐస్ క్రీం) | 6. | వేప కాయలు | 10. | సీతాఫలాలు |
| 3. | (మామిడి పళ్ళు) | 7. | (చల్లని పానీయాలు) | 11. | నేరేడుపళ్ళు |
| 4. | (కొబ్బరి నీళ్ళు) | 8. | (చెరకు రసం) | 12. | (పళ్ళరసాలు) |

## నా గాలిపటం (పేజీ - 57,58)

II) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. హరికి గాలిపటం తయారు చెయ్యటాన్ని అతని స్నేహితుడైన శ్రీను నేర్పించాడు.
2. గాలిపటం తయారుచెయ్యటానికి ఒక రంగు కాగితం, కత్తెర, కొబ్బరి ఈనెలు, జిగురు, చిన్న కాగితం ముక్కలు, దారం, స్కెచ్ పెన్స్, మాంజా కావాలి.
3. గాలి పటాలను సంక్రాంతి పండుగకు ఎగురవేస్తారు.

III) **ఈ పొడుపుకథకు జవాబు చెప్పండి.**

గాలిపటం

IV) **క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు రాయండి.**

1. ఆకాశంలో సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, ఎగురుతున్న పక్షులు, గాలిపటాలు, విమానాలు కనిపిస్తాయి.
2. పిల్లి, కుక్క ఆవు, గేదె, మేక మొదలైనవి.

V) **రంగుల కాగితం లేదా అట్టతో మీరు తయారు చేయగల వస్తువులు రెండింటిని రాయండి.**

1. గ్రీటింగ్ కార్డు 2. పక్షులబొమ్మలు 3. గాలిపటాలు

VII) **ఈ క్రింది పదాలలోని చివరిఅక్షరం పక్కన 'లు' చేరిస్తే బహువచనాలు వస్తాయి. అలా చేర్చి చదవండి, బహువచన పదాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | రంగులు | 2. | చుక్కలు | 3. | పాటలు |
| 4. | అన్నయ్యలు | 5 | వస్తువులు | 6. | కత్తెరలు |
| 7. | ఈనెల | 8. | ముక్కలు | 9. | పుల్లలు |
| 10. | పిల్లలు | | | | |

VIII) **ఈ క్రింది పదాలలోని రెండవ అక్షరానికి బదులుగా 'ళ్ళు' చేర్చి రాయండి, చదవండి. తేడా తెలుసుకోండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పళ్ళు | 2. | ముళ్ళు | 3. | గోళ్ళు |
| 4. | కాళ్ళు | 5. | ఇళ్ళు | 6. | వాళ్ళు |
| 7. | తోళ్ళు | 8. | వేళ్ళు | | |

IX) **పాఠంలో వచ్చిన మనుషులు పేర్లు, వస్తువుల పేర్లు రాయండి.**

| మనుషుల పేర్లు | వస్తువుల పేర్లు |
|---|---|
| 1. శ్రీను | 1. గాలిపటం |
| | 2. మాంజా |
| 2. హరి | 3. కత్తెర |
| | 4. కొబ్బరి పుల్ల |
| | 5. స్కెచ్‌పెన్స్ |
| | 6. రిబ్బన్ పేపర్ |
| | 7. కాగితం |
| | 8. దారం |

## అరటి చెట్టు (పేజీ -60)

IV) **ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

1. అరటిచెట్టు మనకి ఆకులు, పువ్వు, కాయలు, పళ్ళు, దూట ఇచ్చును.
2. అరటిపళ్ళను పూజలు, శుభకార్యాలు, పండుగలకు తప్పనిసరిగా ఉపయోగించెదము. అంతేగాక ప్రతిరోజు పిల్లలు, పెద్దలు అందరు తింటారు.
3. అరటిచెట్టుకి అంటి, అనటి, కదళము, గుచ్ఛఫలము మొదలైన పేర్లుగలవు.

## గుమ్మడిపండు (పేజీ - 61)

**క్రింది చుక్కలను కలిపి, రంగులు వేసి పేరు రాయండి.**

గుమ్మడిపండు.

## సూక్తిసుధ (పేజీ - 64)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. తల్లిదండ్రులు దేవునితో సమానులు.
2. నదులు ఇతరుల కొరకె ప్రవహిస్తాయి.
3. ఆవులు ఇతరుల కొరకు పాలను ఇస్తాయి. చెట్లు పూలను, పళ్ళను గాలిని ఇస్తాయి.
4. దీనులందు భగవంతుడు వుంటాడు.

## సాధన తెలుగు - 4

### దేశభక్తి (పేజీ - 6)

I) **ప్రశ్నలు.**

1. దేశమును ప్రేమించేవారు వట్టి మాటలు కట్టిపెట్టి అందరికి మంచిని కలగచేసే ఏదైనా ఒక గట్టి మేలు చేయాలి.
2. పాడిపంటలను అభివృద్ధి చేస్తే మనుషులందరికి ఆహారం దొరుకుతుంది. దీనివలన మానవులందరు శక్తి వంతులవుతారు.
3. ఇతరులకు ఏ మేలు చేయకుండా నాకు దేశాభిమానం కలదని వట్టి గొప్పలు చెప్పుకోరాదు.
4. దేశమంటే మనుషులు.
5. దేశప్రజలందరు జాతి, మత భేదాలను మరచిపోయి చేయి చేయి పట్టుకొని అన్నదమ్ములవలె ఐక్యతతో నడవాలి.

### చెడ్డవానితో చెలిమి (పేజీ -10,11)

IV) **ఈ పాఠంలో వచ్చిన నామవాచక పదాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అరణ్యం | 2. | జింక | 3. | కాకి |
| 4. | నక్క | 5. | పొలం | 6. | పైరు |
| 7. | రైతు | 8. | వల | 9. | శనివారము |
| 10. | చెట్టు | 11. | కర్ర | 12. | మాంసం |

V) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. జింకను చూసిన నక్క ఇది బాగా బలిసింది. ఎలాగైనా దీని మాంసం తినాలి అనుకొంది.
2. కాకి "కొత్తగా వచ్చిన వారిని నమ్మరాదు. వారిగుణం తెలియకుండా వారితో మైత్రి చేయరాదు." అని జింకకు నీతిని చెప్పింది.
3. నక్క , జింకతో "నేను ఒక చోట మంచి పొలం చూశాను" అక్కడ నీకు బాగా ఆహారం దొరుకుతుంది." అనిచెప్పి పొలం వద్దకు తీసుకువెళ్ళింది.

4. పొలం రైతు తన పంటను నష్టపరుస్తున్న జింకను చూసి ఎలాగైనా దాన్ని చంపాలనుకొని ఒక వలపెట్టాడు. ఆ విషయం తెలియని జింక మేత కోసం వచ్చి వలలో చిక్కింది.

5 వలలో చిక్కిన జింకను చూసిన కాకి దానిని వలనుండి తప్పించటానికి ఒక ఉపాయం ఆలోచించింది. జింకను చచ్చినదానివలె బిర్ర బిగిసి పడుకోమని చెప్పి, తను జింక కళ్ళను పొడుస్తున్నట్లుగా నటించసాగింది. ఇంతలో రైతువచ్చి జింక చచ్చినదనుకొని దానిపైనున్న వలను తీసివేశాడు. వెంటనే కాకి అరచిన అరుపువిని లేడి పరుగెత్తి పారిపోయింది.

6. వలనుండి తప్పించుకొని పారిపోతున్న జింకను చూసిన రైతు తన చేతిలోని కర్రను దానిపైకి విసిరేశాడు. ఆ కర్ర వేగంగా వెళ్ళి చెట్టుచాటున వున్న నక్కకు తగిలి అది చనిపోయింది.

7. ఈ కథ వలన సజ్జనులతో స్నేహం మేలును కలిగించినట్లే దుర్జనులతో స్నేహం కీడును కలిగిస్తుంది. అనునీతి తెలియుచున్నది.

## సూక్తిసుధ (పేజీ - 13)

I) **ప్రశ్నలు.**

1. చదువుకొనేటప్పుడు స్పష్టంగా నోటితో పలుకుతూ జాగ్రత్తగా చదవాలి.

2. కుదురైన దస్తూరిని నేర్చుకొని అక్షరాలను ముత్యాలదండవలె వ్రాయాలి.

3. ధనధాన్యములకంటె ధర్మగుణము గొప్పసంపద

4. పిల్లలు న్యాయంగా వుండటంకంటె గొప్పసంపదలు లేవని, చదువు మిక్కిలి ఘనమైనదని, ఎల్లప్పుడు నిజం చెప్పటం కంటె మించిన నీతి వేరొకటి లేదను గొప్పగుణములను తెలుసుకొని ఆచరించాలి.

## లింగములు (పేజీ - 14)

I) క్రింది పదములు ఏ లింగమునకు చెందినవో తెలుసుకుని వేరుచేసి రాయండి.

| పులింగం | | స్త్రీలింగం | | నపుంసకలింగం | |
|---|---|---|---|---|---|
| 1. | నాన్న | 1. | చెల్లెలు | 1. | గోడ |
| 2. | వాడు | 2. | కమల | 2. | గోదావరి |
| 3. | తాతయ్య | 3. | ఆవు | 3. | పడవ |
| 4. | శ్రీహరి | 4. | ఆమె | | |
| | | 5. | అత్త | | |

## అంతా మన మంచికే ! (పేజీ -17,18)

II) క్రింది బహువచనాలకు ఏకవచనం రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. | శిష్యుడు | 6. | దెబ్బ |
| 2. | అమాయకుడు | 7. | నాణెం |
| 3. | పాత్ర | 8. | పని |
| 4. | గుమ్మం | 9. | గోడ |
| 5. | తలుపు | 10. | గది |

III) క్రింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అశ్రద్ధ | 2. | నష్టం | 3. | కొత్త |
| 4 | అశుభ్రం | 5. | కీడు | 6. | చెడు |

V) మీరు చదివిన ఈ పాఠంలో నుండి పది నపుంసక లింగ పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. | గ్రామం | 6. | పలుగు |
| 2. | ఇత్తడి గిన్నెలు | 7. | గొడ్డలి |
| 3. | గుడి | 8. | పెట్టె |
| 4. | పాత్ర | 9. | బంగారునాణేలు |
| 5. | గుమ్మం | 10. | గోడ |

VI) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. పరమానందయ్యగారు పరమానందపురం అనేగ్రామంలో నివసించేవారు.
2. పరమానందయ్యగారి శిష్యుల పేర్లు సిద్ధి, బుద్ధి. వాళ్ళు వట్టి అమాయకులు.
3. గురువుగారి భార్య శిష్యులతో తమ ఇంటికి చుట్టాలు వస్తున్నారు. కాబట్టి పాతసామాన్లు గదిలో వున్న ఇత్తడి గిన్నెలను శుభ్రంగాతోమిపెట్టమని చెప్పింది.
4. శిష్యులిద్దరూ పాత్రలు తియ్యటానికి సామాన్ల గదిలోకి ఒకరి భుజాలపై ఒకరు చేతులు వేసుకొని వెళ్ళబోయారు. వాళ్ళు బాగా లావుగా వుండటం చేత ఆ గుమ్మం చాల్లేదు. ఇద్దరి తలలు గోడకి కొట్టుకొని దెబ్బకూడా తగిలింది. దాంతో తలుపులను బ్రద్దలు కొట్టవలసి వచ్చింది.
5. శిష్యులు అమాయకత్వంతో తలుపులను బ్రద్దలు కొట్టేసరికి ఆ గదిగోడ కూడా కూలిపోయింది.కాని అందులో దాచిపెట్టిన బంగారు నాణేల పెట్టె బయటపడి గురువుగారికి ఎంతో లాభం కలిగింది.

VII) **క్రింది ఖాళీలను పూరించుము.**

1. పెద్దల మాట <u>చద్దిమూట.</u>
2. ఏది జరిగినా అంతా <u>మనమంచికే</u>!
3. శిష్యుల పనులు గురువుగారికి <u>ఆగ్రహం</u> తెప్పించేవి.

## దిక్కులు - మూలలు (పేజీ - 22)

I) **ప్రశ్నలు.**

1. సూర్యుడు ఉదయించే దిక్కు పేరు తూర్పుదిక్కు.
2. సూర్యుడు పడమర దిక్కున అస్తమిస్తాడు.
3. దిక్కులు నాలుగు. అవి: తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం.
4. మూలలు నాలుగు. అవి: ఆగ్నేయం, నైరుతి, వాయవ్యం,ఈశాన్యం.

II) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | తూర్పు | ఉత్తరం – తూర్పుల మధ్యగల మూల | (1) |
| 2. | నైరుతి | సూర్యుడు అస్తమిస్తాడు | (3) |
| 3. | పడమర | దక్షిణం – పడమరల మధ్య గల మూల | (2) |
| 4. | ఈశాన్యం | సూర్యుడు ఉదయిస్తాడు | (4) |

III) **ఈ క్రింది బహువచనాలకు, ఏకవచనాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పుస్తకం | 2. | స్నేహితుడు | 3. | తరగతి |
| 4. | వస్తువు | 5. | గది | 6. | అర్థం |
| 7. | దిక్కు | 8. | మూల | 9. | చేయి |
| 10. | పాఠం | 11. | పర్వతం | 12. | సముద్రం |

IV) **ఈ పాఠంలో వచ్చిన ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలు నాలుగేసి రాయండి.**

ద్విత్వాక్షర పదాలు – 1. దిక్కులు 2. ఉత్తరం 3. అబ్బాస్ 4. ఎల్లలు

సంయుక్తాక్షరపదాలు –1. సూర్యుడు 2. తూర్పు 3. వస్తువు 4. ఈశాన్యం

## సోమరి తిమ్మడు (పేజీ - 25,26)

II) **క్రింది ఖాళీలను పూరించుము.**

1. తల్లి చెప్పిన పనులు చేయకుండె
2. పుల్లలేరి తెచ్చి గూటిని గట్టె.
3. విద్యలేని వాడు వింత పశువు.
4. మంచి పౌరుడుగ మారె సోమరి తిమ్మడు.
5. నేర్వగలము బుద్ధులు మంచి వేన్నోమనము.

III) **ప్రశ్నలు.**

1. తిమ్మడు మిక్కిలి బద్ధకస్తుడై తిరుగుచున్నాడు.
2. తిమ్మడు బడికి వెళ్ళకుండా ఆటపాటలతో ఆనందించున్నాడు.
3. బడికి పోవుటకు బద్ధకించి, ఆటపాటలతో కాలం గడుపుతున్న తిమ్మని తీరును చూసిన పిల్లలు అతనితో స్నేహం చెయ్యటానికి కూడా ఇష్టపడలేదు.
4. రాబోవు కాలంలో హాయిగా వుండటం కోసం చీమలు బరువైన నూకగింజలను మోస్తూ వాటిని తమ పుట్టలలో నిలువ చేస్తున్నాయని తిమ్మడు జవాబిచ్చెను.
5. తాత పాఠములు విన్న తిమ్మడు బడికి పోయి ఎన్నో విద్యలు నేర్చుకొని తల్లిదండ్రులను మెప్పించెను. బాధ్యతతో ప్రవర్తిస్తూ మంచి పౌరుడుగా మారెను.

IV) **ఈ క్రింది వాక్యములలో గీత గీయబడిన పదములను బహువచనములుగా మార్చి వ్రాయుము.**

1. చెట్టుపై పక్షి పండ్లు తినుచున్నది.
2. కాకి పుల్లలు ఏరి తెచ్చింది.
3. తాత మనుమలను రమ్మని పిలిచెను.

V) **సృజనాత్మకత.**

**3. 'డు' అనే అక్షరం చివర వచ్చేటట్లుగా 10 నామవాచకపదాలు (మనుషులు పేర్లు) రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | రాముడు | 2. | భీముడు | 3. | కృష్ణుడు |
| 4. | సోముడు | 5. | అర్జునుడు | 6. | నకులుడు |
| 7. | బలరాముడు | 8. | గోవిందుడు | 9. | సహదేవుడు |
| 10. | దుర్యోధనుడు | | | | |

**బాల్యస్నేహితులు (పేజీ - 29,30)**

I) **అర్థాలు.**

| | | | |
|---|---|---|---|
| 2. | బాల్యము | = | (ఆ) చిన్నప్పుడు |
| 3. | వస్త్రములు | = | (ఇ) బట్టలు |
| 4. | దర్శించుట | = | (అ) కలియుట |
| 5. | దారిద్ర్యస్థితి | = | (ఆ) బీదరికము |
| 6. | వివాహం | = | (అ) పెళ్ళి |

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. సుదాముడు శ్రీ కృష్ణుని బాల్యస్నేహితుడు. అతని గురువు పేరు సాందీపని మహర్షి.
2. సుదాముడు చిన్నతనంలో శ్రీకృష్ణ బలరాములతో కలిసి విద్యనభ్యసించాడు.
3. సుదాముడు మిక్కిలి బీదవాడు. అతడు చిరిగిన బట్టలను కట్టుకోవడటం చేత అతనికి కుచేలుడు అనే పేరు వచ్చింది.
4. గురువులు, పెద్దలు, పిల్లలు, స్నేహితులు, రోగుల వద్దకు వట్టి చేతులతో పోరాదు.

5. తన బాల్యస్నేహితుడైన సుదాముడు వచ్చాడన్న విషయం తెలుసుకొన్న శ్రీకృష్ణుడు ఎదురు వెళ్ళి మిత్రుణ్ణి ప్రేమతో తీసుకువచ్చి ఉన్నతాసనం మీద కూర్చోబెట్టాడు. కాళ్ళుకడిగి సకల మర్యాదలు చేసి ప్రీతితో విందు భోజనం పెట్టి ఆదరించాడు.

6. కుచేలుని బీదపరిస్థితిని గ్రహించిన శ్రీకృష్ణుడు అపార ధన సంపదలను, నివసించటానికి పెద్ద భవనాన్ని యిచ్చి బాల్యస్నేహితుడైన కుచేలుణ్ణి అనుగ్రహించాడు.

V) **ఖాళీలను పూరింపుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | ద్వారాకా | 4. | సహాయం |
| 2. | అటుకులు | 5. | చిరిగిన వస్త్రములు ధరించిన వాడు. |
| 3. | బలరాముడు | | |

VI) **ఈ పాఠంలో వచ్చిన పది సర్వనామ పదాలు వ్రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | మీరు | 2. | మనం | 3. | అందరు |
| 4. | ఆయన | 5. | వాటిని | 6. | తన |
| 7. | తాను | 8. | అక్కడ | 9. | అతనిని |
| 10. | అది | | | | |

VII) **ఈ పాఠంలో వచ్చిన పుంలింగ పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | స్నేహితుడు | 6. | సాందీపని మహాముని |
| 2. | శ్రీకృష్ణుడు | 7. | బీదవాడు |
| 3. | సుదాముడు | 8. | కుచేలుడు |
| 4. | బలరాముడు | 9. | రాజు |
| 5. | అన్న | 10. | పరమాత్ముడు |

## శతకపద్యములు (పేజీ - 33)

I) **ప్రశ్నలు.**

1. మనం ఎవరికైనా సాయం చేసేటప్పుడు ప్రేమతో, ఆదరణతో చేయాలి.
2. మంచిగా మాట్లాడటం వలన గౌరవం కలుగుతుంది.
3. హాలాహలము పాల సముద్రంలో పుట్టింది.

## ఆశ్చర్యార్థకము (పేజీ -34)

I) **క్రింది సంభాషణ చదివి అవసరమైన చోట ఆశ్చర్యార్థకపు చిహ్నామునుంచండి.**

బీర్బల్ - మహారాజా ! ఆ రోజు వీడు మీతో ఏమన్నాడో బాగాగుర్తుకు తెచ్చుకోండి

రంగయ్య- అయ్యా ! నేనేం మరచి పోలేదు ! నాకు ఎంతో బాగా గుర్తుంది.

అక్బర్ - రంగయ్యా ! నువ్వు ఏమన్నావో ఇందాక నువ్వే చెప్పావు గదా !

## సమయస్ఫూర్తి (పేజీ - 37,38)

IV) **క్రింది పదాలు తారుమారైనాయి. వాటిని సరిచేసి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పొరుగూరు | 2. | ఆగ్రహం | 3. | ఆశ్చర్యము |
| 4. | స్నేహితులు | 5. | ఐదు వందలు | 6. | బంధువులు |

V) **క్రింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.**

1. నాకు జామపండ్లు అంటే చాల ఇష్టం.
2. మా చెల్లెలుకు చీకటి అంటే భయం.
3. సంక్రాంతి పండుగకు రామువాళ్ళ ఇంటికి ఎంతో మంది బంధువులు వచ్చారు.

VI) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. బీర్బల్ యొక్క రాజభక్తి, తెలివితేటలు, సమయస్ఫూర్తి అనునవి అక్బర్ పాదుషా వారికి నచ్చిన గుణాలు.
2. అక్బర్ తన మంత్రులకు ఆగ్రాలో ఎన్ని కాకులు వున్నాయో లెక్కించి మూడు రోజులలో చెప్పమని తన మంత్రులకు ఒక చిక్కు ప్రశ్నను ఇచ్చెను.
3. బీర్బల్ ఆగ్రాలో వున్న కాకుల సంఖ్య ఎనిమిది వేల ఐదువందల నాలుగు అని చెప్పెను.
4. బీర్బల్ తను చెప్పిన కాకుల సంఖ్య సరియైనదని చెబుతూ ఈ క్రింది విధంగా వివరించెను. తను చెప్పిన కాకుల సంఖ్య వేరేవారి లెక్కతో పోల్చి చూస్తే తను చెప్పిన సంఖ్య వేరేవారి సంఖ్య కంటె తక్కువగా వుంటే అవి తమ బంధువులను స్నేహితులను కలుసుకోవడానికి పొరుగూరికి వెళ్ళాయని అర్థం. అలా కాకుండా ఇతరుల లెక్కతో పోలిస్తే తను చెప్పిన సంఖ్య ఎక్కువగా వుంటే కొన్ని కాకులు తమ బంధుమిత్రులను కలుసుకోవాడానికి ఆగ్రా వచ్చాయని అర్థం.

VII) **ఈ పాఠంలో వచ్చిన ఆశ్చర్యార్థక వాక్యాలు నాలుగింటిని రాయండి.**

1. బీర్బల్ ! ఆగ్రాలో ఎన్ని కాకులు వున్నాయో నేను తెలుసుకోవాలను కుంటున్నాను.
2. సభికులు బీర్బల్ అంత ఖచ్చితంగా కాకులు సంఖ్య ఎలా చెప్పాడా ! అని ఆశ్చర్యపోయారు.
3. కొన్ని కాకులు తమ బంధువులను స్నేహితులను కలుసుకోవడానికి పొరుగూరికి వెళ్ళా యన్నమాట !
4. చూశారా ! బీర్బల్ తెలివి తేటలు, సమయస్ఫూర్తి.

## క్రియ (పేజీ - 39)

I) **క్రింది పేరాను చదివి క్రియా పదములకింద గీతగీసి గుర్తించుము.**

ఉమ సెలవలకి వాళ్ళ తాతగారి ఊరికి <u>వెళ్ళింది</u>. దోవలో పంట పొలాలను <u>చూసింది.</u> ఈ ఊరి చెరువులో కొందరు పిల్లలు ఈత <u>కొడుతున్నారు</u>. కొందరు స్త్రీలు బావి నీటిని <u>తోడుతున్నారు.</u> ఆవులు, దూడలు అంబా అని అరుస్తూ మేతకు <u>వెడుతున్నాయి</u>. అందరి ఇళ్ళముందు పెద్దపెద్ద ముగ్గులు <u>వేసి వున్నాయి</u>.

II) **క్రింది వాక్యాలు చదవండి. క్రియాపదాలను సరైన పట్టికలో రాయండి.**

<u>జరిగినపని</u>

1. పాటపాడింది. 2. నిన్న సినిమాకు వెళ్ళాము.

<u>జరుగుతున్నపని</u>

1. క్రికెట్ ఆడుతున్నాడు. 2. జామకాయ కొరుకుతున్నది.

<u>జరగబోయేపని</u>

1. రేపు ఊరినుండి వస్తుంది. 2. రేపు విజయవాడ వెళ్తాము.

## బాలలదినోత్సవం (పేజీ - 43)

IV) **క్రియా పదములతో జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | గీత బడికి | ఎగురుచున్నది | ( 3 ) |
| 2. | ఆవులు | వెళ్ళింది | ( 1 ) |
| 3. | జెండా | ఎగురవేస్తున్నారు | ( 4 ) |
| 4. | వారు గాలిపటాలు | గడ్డిమేయుచున్నవి | ( 2 ) |

V) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. బాలలదినోత్సవాన్ని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజైన నవంబరు 14 వ తేదీనాడు జరుపు కొంటారు.

2. చాచా నెహ్రూ 1889వ సంవత్సరం నవంబరు 14వ తేదీన అలహాబాదులో జన్మించారు.

3. నెహ్రూ గారి తండ్రి పేరు మోతిలాల్ నెహ్రూ. తల్లి పేరు స్వరూపరాణి.

4. అతిథులకు పుట్టిన రోజు బాలుడైన బాల నెహ్రు తమ ఇంటి వెనుక గులాబీ తోటలో ఒక అందమైన గులాబి పువ్వు కోసి తన కోటు గుండీకి అమర్చుకుంటూ కనిపించాడు.

5. నెహ్రూవలె గొప్పనాయకుడు కావాలంటే ఆయన ఆదర్శాలను, పట్టుదల, కృషి, శ్రమ, త్యాగం మొదలైన గుణాలను అలవరచుకోవాలి.

VI) **ఈ పాఠంలో వచ్చిన ఈ క్రింది పదాలు రాయండి.**

**అ. <u>సంశ్లేషాక్షరపదాలు</u>**

1. స్వాతంత్ర్యము 2. సంస్కృతభాష

**ఆ. <u>ద్విత్వాక్షర పదాలు</u>**

1. యిల్లు 2. ఎన్నో 3. చిన్నప్పుడు

**ఇ. <u>సంయుక్తాక్షర పదాలు</u>**

1. ఉపాధ్యాయుడు 2. బాలల దినోత్సవం 3. నిర్వహించు

## సమైక్యతాగీతం (పేజీ - 45)

II) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. మతం అనేది మనిషి అభివృద్ధికి అడ్డుగావుండి దానివలన పోట్లాటలు వస్తూవుంటే ఆ మతమనేది వద్దు.

2. కలహాలను, కక్షలను కలిగించే గతం వద్దు

3. హిందువులు, ముస్లిములు సోదర మానవులవలె మెలగాలి.

III) **క్రింది ఖాళీలను పూరింపుము.**

1. మతమన్నది <u>నాకంటికి</u> మసకైతే
<u>మతమన్నది</u> మా మనసుకు మబ్బైతే
మతం వద్దు <u>గితం వద్దు</u>
మాయా <u>మర్మం</u> వద్దు

2. ద్వేషాలు <u>రోషాలూ</u> తెచ్చేదే <u>మతమైతే</u>
<u>కలహాలు</u> కక్షలు కలిగించేదే <u>గతమైతే</u>
మతం వద్దు <u>గతం</u> వద్దు
<u>మారణ హోమం</u> వద్దు

IV) **క్రింది పదాలను కలిపి రాసి వాటి అర్థాలను తెలుసుకోండి.**

1. పంటపొలం
2. కొబ్బరి పాలు
3. కోకిల పాట
4. గంగనీరు
5. తిరుపతి కొండలు

## సెలవు చీటీ (పేజీ - 46)

I) **ప్రశ్నలు.**

1. సెలవు చీటిలో వాడబడిల విరామచిహ్నాములు కామ, వాక్యాంత బిందువు, మరియు ఆశ్చర్యార్థకము.

## ప్రశ్నార్థకము (పేజీ - 47)

II) **పై పేరాలో వచ్చిన ప్రశ్నార్థక పదాలను వ్రాయండి.**

1. ఏమిటి ?
2. ఏ పాఠశాల నుండి వచ్చావు?(ఏది)
3. ఎక్కడ ?
4. ఎందుకు ?
5. ఎన్ని ?

III) **క్రింది వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా మార్చి రాయండి.**

2. అక్బర్ మంత్రి పేరు ఏమిటి ?
3. ఆయన ఎవరు ?
4. ఆ బొమ్మ వెలఎంత ?

## సుమతీ శతక నీతులు (పేజీ -49)

I) **ప్రశ్నలు.**

1. నీచుడు మిక్కిలి చెడ్డవాడు. అతడు విష జంతువులకంటే కూడా మిక్కిలి ఎక్కువ కీడును కలిగిస్తాడు.
2. చీమలు పెట్టిన పుట్టలను పాములు తమ నివాసములు చేసుకొంటాయి.
3. తన కొడుకును చూసి జనుల మెచ్చుకొన్నప్పుడు తండ్రికి నిజమైన సంతోషం కలుగుతుంది.

## తెలుగు సంత్సరాలు (పేజీ – 52,53)

V) **ప్రశ్న – జవాబులు.**

1. తెలుగువారికి ఉగాది పండుగతో కొత్త సంవత్సరం మొదలవుతుంది.
2. తెలుగు సంవత్సరముల సంఖ్య 60.
3. తెలుగు సంవత్సరములలో మొదటి సంవత్సరం పేరు ప్రభవ.
4. తెలుగు సంవత్సరములలో ఆఖరి సంవత్సరం పేరు అక్షయ.
5. ఇప్పుడు జరుగుతున్న తెలుగు సంవత్సరం పేరు మన్మథ.

VI) **ఈ పాఠంలో రమ్య తన తాతగారితో చేసిన సంభాషణలో నుండి ఐదు ప్రశ్నార్థక వాక్యాలను రాయండి.**

1. ఇప్పటి దాకా నువ్వు నేర్చుకోలేదా ?
2. ప్రతి ఉగాదికి సంవత్సరం పేరు మారుతుందా ?
3. నా కోసం ఏమన్నా తెచ్చావా ?
4. ఈ అరవై సంవత్సరాలు పూర్తి అయిపోయాక కొత్త పేర్లు పెడతారా ?
5. మనం ఎక్కడికైనా వెళ్ళాలా ?

VII) **కింది గళ్ళలోని అక్షరాలలో కొన్ని సంవత్సరాల పేర్లు దాగి వున్నాయి. వాటిని గుర్తించి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ప్రమోదూత | 2. | ప్రభవ | 3. | బహుధాన్య |
| 4. | క్రోధన | 5. | ప్లవ | 6. | విజయ |
| 7. | వికారి | 8. | యువ | 9. | జయ |
| 10. | సౌమ్య | 11. | శార్వరి | 12. | ఆనంద |

## విశ్లేషణములు (పేజీ-54)

I) **క్రింది వాక్యాలను చదవండి. విశేషణపదాల కింద గీతగీసి గుర్తించండి.**

1. పిచ్చుక చిన్న పక్షి.
2. మందారం ఎరుపు, మల్లెపూవు తెలుపు.
3. కొబ్బరినీళ్లు తియ్యగా వున్నాయి.
4. నక్క జిత్తులమారి జంతువు.
5. పాలు వేడిగా వున్నాయి.
6. తాటిచెట్టు పొడుగు.

II) **క్రింది పేరాను చదివి తారుమారైన విశేషణ పదాలను సరిచేసి రాయండి.**

పిల్లలు జంతువు ప్రదర్శనశాలకు వెళ్ళారు. అక్కడ పొడవైన జిరాఫీలను, పసుపురంగు సింహాలను, నల్లని ఎలుగుబంట్లను చిట్టిపొట్టి కుందేళ్ళను చూశారు. కొండచిలువలను చూసి భయంతో పరుగెత్తారు. అందమైన చిలుకల్ని చూసి ఆనందంగా చప్పట్లుకొట్టారు.

## గోల్కొండ కోట (పేజీ - 57,58)

III) **'అ' చేర్చిన వ్యతిరేక పదాలు.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3. | అకాలం | 4. | అజ్ఞానం | 5. | అవిద్య |
| 6. | అధర్మం | 7. | అమితం | | |

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. గోల్కొండ కోట హైదరాబాదు నగరానికి పశ్చిమంగా 10 కిలో మీటర్ల దూరంలో వుంది.
2. గోల్కొండ కోటపై ఒకప్పుడు 7 బురుజులు వుండేవి.
3. గోల్కొండ కోటలో గల రాజభవనం పేరు బాల హిస్సార్ !

V) **ఖాళీలు పూరింపుము.**

1. గొల్లకొండ
2. గోకులదాసుబావి
3. బోనాల
4. బహమనీ

VI) **క్రింది వాక్యాలలోని విశేషణములను గీతగీసిన గుర్తించండి.**

1. నన్ను రాజులు <u>అందంగా</u> తీర్చిదిద్దారు.
2. నేను ఎంతో <u>ఎత్తున</u> నిర్మించడ్డాను.
3. నా దగ్గరకు వచ్చేదారి <u>వంకరటింకరగా</u> వుంటుంది.
4. నా <u>గొప్పదనం</u> గురించి మీకు తెలియదు.
5. అది ఒక <u>పెద్ద</u> బావి.

**ఆకుకూరలు (పేజీ – 59,60)**

II) **పైన ఇవ్వబడిన ఆకుకూరలు కాకుండా మిగిలిన ఆకు కూరల పేర్లు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | చేమకూర | 2. | చింతచిగురు | 3. | కొయ్యకూర |
| 4. | అవిసెకూర | 5. | పుదీనా | 6. | సోయకూర |

| III) | కాయకూరలు | | దుంపకూరలు |
|---|---|---|---|
| 2. | దొండకాయ | 2. | బంగాళా దుంప |
| 3. | దోసకాయ | 3. | చిలకడ దంప |
| 4. | ఆనపకాయ | 4. | క్యారెట్ |
| 5. | వంకాయ | 5. | బీట్‌రూట్ |
| 6. | చిక్కుడుకాయ | 6. | ముల్లంగి |
| 7. | బీరకాయ | 7. | కంద |
| 8. | ములక్కాడ | 8. | పెండలం |
| 9. | బెండకాయ | 9. | గాజర్ |
| 10. | అరటి కాయ | 10. | టర్నిప్ |

**ఉడుత సాయం (పేజీ - 63,64)**

III) **వచనాలు మార్చిరాయుట.**

1. కవి <u>పాట</u> రాస్తున్నాడు.
2. వారు <u>ఉయ్యాల</u> ఊగుతున్నారు.
3. <u>గురువులు</u> చెప్పిన పని చెయ్యాలి.
4. జ్వరం వస్తే <u>మందుబిళ్ళలు</u> వేసుకున్నాను.
5. రాజు <u>యుద్ధాలు</u> చేశాడు.

IV) **వ్యతిరేకపదాలు.**

2. పెద్ద × చిన్న     3. కష్టం × సుఖం
4. చిన్న × పెద్ద     5. మొదటి × చివరి

V) **'రా' మొదటి అక్షరంగా వచ్చిన పదాలు.**

రా జు

రా ము డు

రా క్ష సు డు

రా వ ణా సు రు డు

VI) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దశరథునికి నలుగురు కుమారులు. వారు శ్రీ రాముడు, లక్ష్మణుడు,భరతుడు, శత్రుఘ్నుడు.
2. శ్రీరాముడు కరుణ, దయ, వినయం అనుగొప్ప గుణములు కలిగినవాడు.
3. శ్రీరాముని తండ్రియైన దశరథుడు తన రెండవ భార్యయైన కైక కోరిక ప్రకారం శ్రీ రాముని 14 సంవత్సరాలు వనవాసానికి పంపి ఆమె కుమారుడైన భరతునికి పట్టాభిషేకం చెయ్యటానికి ఒప్పుకొన్నాడు. అందుచేత తల్లితండ్రుల ఆజ్ఞ ప్రకారం శ్రీరాముడు వనవాసమునకు వెళ్ళాడు.
4. వానరసైన్యం వారధి కట్టడం చూసిన ఉడుత తనుకూడా శ్రీరామునికి సాయం చేయాలనుకొంది. వెంటెనే అది సముద్రపు నీళ్ళలో మునిగి వచ్చి, తన తడి శరీరంతో ఇసుకలో పొర్లి తన ఒంటికి అంటుకొన్న ఇసుకను తీసుకువెళ్ళి ఆనకట్ట వద్ద విదిలించేది. అలా ఒకసారి చేస్తేనే గుప్పెడు ఇసుక రాలేది. అలా రోజూ చాలా సార్లు చేస్తూ ఆనకట్ట నిర్మాణానికి ఇసుకను చేర వేసింది. తనవంతు సాయం చేసింది.
5. ఆనకట్ట నిర్మాణానికి తనవంతుగా ఇసుకను చేరవేస్తున్న ఉడుతను చూసిన శ్రీ రాముడు దాని భక్తిని, సేవాగుణాన్ని, ఉపకార బుద్ధిని చూసి ముచ్చట పడ్డాడు.

VII) **క్రింది ఖాళీలను పూరింపుము.**

1. కోసల
2. కౌసల్య, సుమిత్ర, కైకేయి
3. పర్ణశాల
4. 14
5. రావణాసురుడు
6. హనుమంతుడు

VIII) **ఈ పాఠంలో వచ్చిన మనుషుల పేర్లు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | దశరథుడు | 7. | భరతుడు |
| 2. | కౌసల్య | 8. | శత్రుఘ్నుడు |
| 3. | సుమిత్ర | 9. | సీత |
| 4. | కైకేయి | 10. | రావణుడు |
| 5. | శ్రీరాముడు | 11. | సుగ్రీవుడు |
| 6. | లక్ష్మణుడు | 12. | హనుమంతుడు |

# సాధన తెలుగు - 5

## తల్లీభారతి! వందనం (పేజీ - 5)

II) **మీరు ఎవరెవరికి ఎప్పుడు " వందనం" చెబుతారో రాయండి.**

1. దైవ ప్రార్థన చేసినప్పుడు, గుడికి వెళ్ళినప్పుడు వందనం చేస్తాము.
2. పండుగ రోజులలో, పుట్టిన రోజునాడు పెద్దవారికి వందనం చేస్తాము.
3. గురువులు, పండితులు ఎదురైనప్పుడు వందనం చెబుతాము.

III) **క్రింది పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించండి.**

1. మేము మా ఇంట్లో ప్రతిరోజు దేవునికి వందనం చేస్తాము.
2. సరిహద్దుల్లో గల సైనికులు ఎల్లవేళలా దేశాన్ని రక్షిస్తారు.

IV) **గేయం చదివి క్రింది ఖాళీలను పూరింపుము.**

1. జాతి గౌరవం పెంచెదమమ్మా.
2. కులమత బేదం మరచెదము.
3. కలతలు మాని మెలగెదము.
4. మానవులంతా సమానులంటూ
5. మమతను సమతను పెంచెదము.

## సుమతీ శతక పద్యములు (పేజీ - 8)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. శివుని యొక్క స్నేహితుడు కుబేరుడు.
2. తనకు కీడు చేసిన వాడికి కూడా మేలుచేసేవాడు నేర్పరి.
3. మనిషికి అతని యొక్క కోపమే అతనికి శత్రువు.
4. గురువు ఆజ్ఞను జవదాటరాదు.

III) **క్రింది ఖాళీలను పూరింపుము.**

1. తన శాంతమె తనకు రక్ష.
2. పొరకుమీ రణమందున
3. తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ !
4. దూరకు మీ బంధుజనుల దోషము సుమ్మీ !

**శిబి చక్రవర్తి (పేజీ - 12)**

V)

| నామవాచకం | సర్వనామం | విశ్లేషణం | క్రియ |
|---|---|---|---|
| ధర్మరాజు | వారి | ఉత్తమగుణాలు | చెప్పబడుతున్నాయి |
| హరిశ్చంద్రుడు | ఇతరులకు | గొప్పదాతలు | జీవనం చేశారు |
| శిబిచక్రవర్తి | ఆయన | ధర్మపాలన | అనుకున్నారు |
| ఉశీనర | అందరూ | సుఖజీవనం | చేస్తున్నాడు |
| ఉశీనరుడు | అప్పుడు | సత్యగుణం | చదువుకుందాం |
| మాధవి | మనం | | మొదలుపెట్టారు |

VI) **క్రింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించండి.**

1. నాకు జ్వరం వచ్చినప్పుడు మా అమ్మ వినాయకుని శరణు వేడింది.
2. ఎంతో మంది బీదపిల్లలు ఆకలితో నకనక లాడుతున్నారు.
3. శ్రీ కృష్ణుడు ద్రౌపదికి అభయం ఇచ్చాడు.

VII) **ఈపాఠంలో ఈక్రింది మాటలు ఎవరు,ఎవరితో అన్నారో రాయండి.**

1. పై మాటలను శిబి చక్రవర్తి పావురంతో అన్నాడు.
2. పై మాటలను డేగ శిబిచక్రవర్తితో అన్నది.
3. పై మాటలను పావురం శిబిచక్రవర్తితో అన్నది.

## వ్యాకరణ పునశ్చరణ (పేజీ - 13)

I) **ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దాతపేరు రంతిదేవుడు. పేర్లను తెలిపే పదాలను నామవాచకాలు అంటారు.
2. రంతిదేవుడు గొప్పదాత. గుణాన్ని తెలిపే ఈ పదాన్ని విశేషణము అంటారు.
3. 'ఆయన' అనే పదం రంతిదేవునికి బదులుగా వాడబడింది. ఇటువంటి పదాలను సర్వనామాలు అంటారు.
4. పై వాక్యంలోని క్రియాపదం 'చేశాడు'.

## బంగారు పండ్లు (పేజీ - 17)

III) **క్రింది పదములను సొంత వాక్యములలో నుపయోగించి రాయండి.**

1. పెద్దలకు నమస్కారం చేసినప్పుడు <u>కలకాలం</u> సుఖంగా వుండమని దీవిస్తారు.
2. ఉపాధ్యాయ దినోత్సవం నాడు పిల్లలు తమగురువులకు శాలువాకప్పి <u>గౌరవిస్తారు.</u>
3. పండుగ రోజులలో మేము పిండివంటలు చేసుకొని <u>భక్షిస్తాము.</u>

IV) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కాపువాడు కొన్ని మామిడి టెంకలను భూమిలో నాటుచున్నాడు.
2. ముసలివాడిని చూచిన రాజు తన పరివారంతో "ఈ ముసలి వాడు వెర్రివానివలెవున్నాడు. అతడు ఇంకా ఎంతకాలం బ్రతుకదలచి ఈ రోజు మామిడి టెంకలను

పాతుచున్నాడో కదా ! కాటికి కాళ్ళు చాచుకొన్న ఈ ముదుసలి మామిడి పండ్లను తినుటకు కలకాలం బ్రతుకదలచి కాబోలు ఈ పని చేయుచున్నాడు. లేనిచో ఈనాడు ఈ పనిచేస్తూ కాలం వృథా చేయుట ఎందుకు?" అని పలికెను.

3. రాజు మాటలు విన్న ముసలి వాడు తాను నాటుచున్న చెట్ల పండ్లను తినదలచి తను ఆపని చెయ్యటం లేదని, పూర్వం మన పెద్దవారు. అనుసరించిన మార్గమునే తాను కూడా అనుసరించుచున్నానని జవాబు చెప్పెను.

4. ముసలి వాని మాటలకు సంతోషించిన రాజు ఆ వృద్ధుని గౌరవించి ప్రేమతో అతనికి ఏడు బంగారు కాసులను బహుమతిగా ఇచ్చెను.

5. ముసలి వాడు సంతోషముగా రాజుతో "రాజా ! ఈనాడు నేను నాటిన ఈ మామిడి విత్తనములు వృథాకాలేదు. నాటిన తొలి రోజే నాకు అవి ఏడు బంగారు నాణెములను ఇచ్చినవి" అని పలికెను.

**అవ్యయము (పేజీ - 18)**

I) **క్రింది వాక్యములలోని అవ్యయములను గీతగీసి గుర్తించుము.**

1. ఆ ఇల్లు <u>భలే</u> బాగుంది.
2. వర్షాలు పడ్డాయి <u>కాబట్టి</u> నీటి కొరతలేదు.
3. <u>అయ్యో!</u> నీకు దెబ్బ తగిలిందా?
4. కౌరవులు <u>మరియు</u> పాండవులు అన్నదమ్ముల పిల్లలు.
5. వాడు <u>మిక్కిలి</u> తెలివిగలవాడు <u>కావున</u> వాడిని ఎవరూ మోసగించలేరు.

## కనువిప్పు (పేజీ-22)

V. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.

1. శ్రీ కృష్ణదేవరాయలు విజయనగరసామ్రాజ్యానికి రాజు. ఆయన చక్కని పాలకుడు, కవి, కళాపోషకుడు.

2. శ్రీ కృష్ణదేవరాయల ఆస్థానంలో ఎనిమిది మంది కవులు కలరు.

3. తిమ్మరుసు సలహా ప్రకారం శ్రీకృష్ణదేవరాయలు రాజ్యంలోని రాజోద్యోగులను, పెద్దలను పిలిపించి ఇంటికొక మేలుజాతి గుర్రము నిచ్చెను. గుర్రాల పోషణ కోసం కొంత ధనమిచ్చి వాటిని జాగ్రత్తగా పోషించమని చెప్పెను. అంతేగాక బాగా పోషించిన వారికి మంచి బహుమతి నిచ్చి సత్కరిస్తానని చెప్పెను.

4. తెనాలి రామలింగనికి రాజుగారిచ్చిన గుర్రాన్ని పోషించడం కష్టంగా మారింది. అందుచేత ఆ గుర్రాన్ని కదలడానికి వీలులేని, గాలి, వెలుతురు రానటువంటి ఒక చిన్న గదిలో కట్టేసి తలుపులు మూసి బంధించెను. అంతేగాక ప్రతిరోజు ఒక కిటికీ ద్వారా గుప్పెడు ఎండు గడ్డి పరకలను మాత్రమే ఆహారంగా వేసేవాడు. ఇందువలన ఆ గుర్రం ఆహారం చాలక బక్క చిక్కిపోయింది.

5. రాయలవారు తాను రామలింగనికి ఇచ్చిన మేలు జాతి గుర్రం బాగా బలిసి వుంటుందని తలపోసెను. గుర్రాన్ని చూడడం కోసం గది తలుపులు బద్దలు కొట్టించగా బక్కచిక్కి చావటానికి సిద్ధంగా వున్న గుర్రాన్ని చూసేసరికి రాయలవారికి బాగా కోపం వచ్చింది.

6. తనపై కోపగించిన రాయలవారితో రామకృష్ణుడు "మహారాజా ! మన్నించండి. దేశభక్తులందరూ గుర్రాలను పోషించలేరు అనే విషయాన్ని తెలియజెయ్యటానికి నేను ఇలా చేసాను. ఎవరు ఏ పని చేయగలరో వారికి మాత్రమే ఆ పని అప్పగిస్తే బాగుంటుంది అని చెప్పడానికి ఇలా చేశాను. క్షమించండి" ! అని వేడుకొన్నాడు.

VI) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ కృష్ణ దేవరాయలు | కవులు | ( 4 ) |
| 2. | తెనాలి రామకృష్ణుడు | మంత్రి | ( 3 ) |
| 3. | తిమ్మరుసు | వికటకవి | ( 2 ) |
| 4. | అష్టదిగ్గజములు | రాజు | ( 1 ) |

VII) **ఈ పాఠంలో వచ్చిన ఐదు ద్విత్వాక్షర, సంయుక్తాక్షరపదములు రాయండి.**

| ద్విత్వాక్షరపదాలు | | సంయుక్తాక్షరపదాలు | |
|---|---|---|---|
| 1. | తిమ్మరుసు | 1. | శ్రీ కృష్ణదేవరాయలు |
| 2. | దిగ్గజములు | 2. | రామకృష్ణుడు |
| 3. | గుర్రాలు | 3. | సామ్రాజ్యము |
| 4. | బక్కచిక్కిపోయింది | 4 | ప్రోత్సాహం |
| 5. | గడ్డము | 5 | ఆశ్విక దళము |

**భాషాభాగములు (పేజీ - 23)**

I) **ఖాళీలను పూరించుము.**

1. క్రియ 2. నామవాచకము 3. సర్వనామము
4. అవ్యయము 5. విశేషణము

II) **నిర్వచనము.**

1. పేర్లను తెలుపునది.
2. నామవాచకమునకు బదులుగా వాడబడునది.
3. పనిని గురించి తెలుపుపదము.
4. నామవాచకము, సర్వనామముల గుణమును తెలుపునది.
5. లింగవచన, విభక్తులు లేనిది.

III) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ కృష్ణుడు | విశేషణము | ( 5 ) |
| 2. | అది | అవ్యయము | ( 4 ) |
| 3. | పరిగెత్తుచున్నాడు | నామవాచకము | ( 1 ) |
| 4. | అయ్యో ! | సర్వనామము | ( 2 ) |
| 5. | ఎత్తైన | క్రియ | ( 3 ) |

**స్వచ్ఛభారత్ (పేజీ - 27)**

IV) **సొంతవాక్యాలు.**

1. ముసలివారికి పెన్షన్లు ఇచ్చి ప్రభుత్వం వారికి <u>చేయూత</u>ను ఇస్తోంది.
2. మనిషి జీవించటానికి గాలి, నీరు, ఆహారం చాలా <u>అవసరం</u>.
3. సంపెంగ పూలు మంచి <u>సువాసన</u>ను వెదజల్లుతాయి.
4. పండ్లు కోసేటప్పుడు చాకును <u>జాగ్రత్త</u>గా పట్టుకోవాలి.

V) **ప్రశ్న - జవాబులు.**

1. వాతావరణ కాలుష్యం వలన కడుపులో తిప్పటం, వాంతులు, తలనొప్పి, జ్వరం మొదలైన అనారోగ్యాలు కలుగుతాయి.
2. బాలూకు తను, వాళ్ళ అక్క మరియు వాళ్ళ స్నేహితులందరు కలిసి స్నచ్ఛ భారత్‌కు సంబంధించిన పోస్టర్లను తయారు చేయాలనే అయిడియా వచ్చింది. ఈ పోస్టర్ల మీద రోడ్లను శుభ్రం చేస్తున్నవారి బొమ్మలను అతికించటం ద్వారా 'స్వచ్ఛభార్‌త్' గురించి అందరికి తెలియజేయాలని అతని ఆలోచన.
3. రమ్య 'స్వచ్ఛభారత్' కార్యక్రమం కోసం కొంతమంది స్నేహితులతో పోస్టర్ల మీద బొమ్మలు వేయిస్తానని చెప్పింది. మరి కొంతమందితో కలిసి స్వచ్ఛభారత్‌కు సంబంధించిన వాక్యాలను సేకరించి ఆ బొమ్మల క్రింద రాసి పోస్చర్లను తమ వీధిలోను, పక్కవీధిలోను పెట్టి అందరికి ఈ కార్యక్రమాన్ని గురించి తెలుపుదామని చెప్పింది.

VI) **కింది వాక్యాలు ఎవరు, ఎవరితో అన్నారో రాయండి.**

1. ఈ వాక్యాన్ని బాలు వాళ్ళ నాన్నతో అన్నాడు.
2. ఈ వాక్యాన్ని రమ్య తన తండ్రితో పలికింది.
3. రామారావు తన పిల్లలైన బాలు, రమ్యలతో పై వాక్యాన్ని అన్నాడు.

## వ్యాకరణం (పేజీ - 28,29,30)

బి. **మిగిలిన వాక్యములలో కర్తను గుర్తించి వ్రాయండి.**

ఆ. వాల్మీకి ఇ. నాన్న ఈ. కవిత ఉ. పవన్

ఎ. **కర్మను తెలియజేసే పదాలను గురించుట.**

అ. రామాయణము ఆ. అంగడి

ఇ. తులసి మొక్కలు ఈ. కుక్క

I) **కర్త - కర్మ - క్రియలను వేరు చేసి పట్టికలో రాయండి.**

| | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| 1. | శ్రీ రాముడు | రావణుడు | ఓడించెను |
| 2. | గురజాడ | కన్యాశుల్కం | రచించెను |
| 3. | కులీకుతుబ్‌షా | చార్మినారును | నిర్మించెను |
| 4. | డేగ | పావురమును | తరుముచున్నది |
| 5. | శివ | కథల పుస్తకం | చదువుచున్నాడు |

## భద్రాద్రి పోదాము వస్తారా ! (పేజీ - 33)

II) **ప్రశ్న - జవాబులు.**

1. తాత పిల్లలను పడవెక్కి భద్రాద్రికి పోదాము వస్తారా ? అని అడిగాడు.
2. భద్రాద్రి వెడితే గోదారిని, రామయ్యను, సీతను, లక్ష్మణుని, హనుమంతుని మరియు కొండలు, కోనలు చూసి రావచ్చు.
3. భద్రాద్రి లక్ష్మణుని చూచిన తరువాత పిల్లలు సోదరసేవను గురించి నేర్చుకొంటారు.

III) **లింగముల పట్టిక.**

| పుంలింగం | స్త్రీలింగం | నపుంసకలింగం |
|---|---|---|
| రామయ్య | సీతమ్మ | పడవ |
| హనుమంతుడు | | కోనలు |
| తాత | | గోదారి |
| లక్ష్మన్న | | కొండలు |

IV) **పేరా చదివి , . ! ? లను వుంచుట.**

పూర్వం ఒక అడవిలో ఒక నక్క , కాకి, పులి స్నేహంగా వుండేవి. అవి ఒకనాడు ఆ అరణ్యంలో తిరుగుతున్న బాగాబలిసిన ఒక ఒంటెను చూశాయి. వెంటనే అవి దాని వద్దకు వెళ్ళి, “నువ్వు ఎక్కడి దానవు ? నీ పేరు ఏమిటి ? ఇక్కడికి ఎందుకు వచ్చావు?” అని ప్రశ్నించాయి.

ఆ మాటలకు ఆ ఒంటె “స్నేహితులారా ! నా పేరు నీలగ్రీవుడు. నా యజమాని బాధపడలేక నేను పారిపోయి ఈ అడవిలోకి వచ్చాను !” అని చెప్పింది.

## మన పండుగలు (పేజీ - 39,40)

V) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఉగాది, వినాయకచవితి, దసరా పండుగలను తొమ్మిది రోజుల పాటు చేసుకొంటారు.
2. ఉగాది పండుగ చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వస్తుంది.
3. వినాయకచవితి నాడు అనేక రకాల విగ్రహాలను పెట్టి వినాయకుడిని పూజిస్తారు. విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడి ప్రకృతిలో లభించే నేరేడు, మారేడు, జిల్లేడు, గరిక మొదలైన 21 రకాల ఆకులతో పూజించి తమ పనులను ఆటంకాలు కలుగకుండా చూడమని ప్రార్థిస్తారు.

4. సంక్రాంతి పండుగను భోగి, మకర సంక్రాంతి, కనుము అనే పేర్లతో మూడు రోజులు చేసుకొంటారు. ఇంటిముందు పెద్దపెద్ద ముగ్గులు వేస్తారు. బొమ్మల కొలువు పెడతారు. భోగినాడు భోగిమంటలు వేస్తారు. పిల్లలకు భోగిపళ్ళు పోస్తారు. సంక్రాంతి నాడు పొంగలి చేసి దేవునికి నైవేద్యం పెడతారు. గాలిపటాలు ఎగురవేస్తారు. మూడవ రోజైన కనుము నాడు పశువులను అలంకరించి, పూజించి పశువుల పండుగ జరుపుకొంటారు.

5. రంజాన్ పండుగను 'ఈద్', 'ఈద్ -ఉల్- ఫితర్' అనే పేర్లతో పిలుస్తారు.

6. క్రిస్‌మస్ పండుగను ఈవ్, క్రిస్మస్, బాక్సింగ్ దినం అనే పేర్లతో మూడు రోజులు జరుపుకొంటారు. ఇవి ప్రతి సంవత్సరం డిసెంబరు 24, 25, 26 తేదీలలో వస్తాయి.

VI) **ఖాళీలను పూరించుము.**

1. ఈద్, క్రిస్మస్, బాక్సింగ్ దినం
2. భోగి , సంక్రాంతి, కనుము
3. నరకచతుర్దశి, దీపావళి, అమావాస్య
4. స్వాతంత్ర్యదినం, గణతంత్రదినం

VII) **జతపరచుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఉగాది | దేవీనవరాత్రులు | ( 4 ) |
| 2. | రంజాన్ | గణేశ్ చతుర్థి | ( 3 ) |
| 3. | వినాయకచవితి | ఈద్, ఈద్-ఉల్ - ఫతర్ | ( 2 ) |
| 4. | దసరా | యుగాది, సంవత్సరాది | ( 1 ) |

## శతక పద్యములు (పేజీ - 43)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

1. అల్పుడు ఎప్పుడూ గర్వంగా మాట్లాడుతాడు. కాని మంచివాడు. మెల్లగా, నిరాడంబరముగా మాట్లాడుతాడు.
2. జన్మ భూమికంటె సుఖాన్నిచ్చే స్వర్గం వేరేలేదు. మాతృభాష కంటె తీయనైన భాష మరియొక్కటి లేదు. అదే విధంగా కన్నతల్లి కంటె గొప్పదైవం వేరేలేదను విషయములను తెలుగుబిడ్డగా నేను తెలుసుకొనవలెను.
3. మంచి మిత్రుడు చెడ్డపనులు చేయకుండా నివారించును. మంచిపనులను చేయుటకు ప్రొత్సహించును. మిత్రుని యొక్క రహస్యములను దాచును, సద్గుణములను ప్రోత్సహించును. ఆపదలో నున్న మిత్రుడికి సహాయము చేయును. ధనము లేనప్పుడు సహాయము చేయును. ఇవి మంచి మిత్రుని యొక్క లక్షణములు.
4. మంచివారితో స్నేహం చేయటం వలన సంపద పెరుగుతుంది. పేరు ప్రతిష్ఠలు కలుగుతాయి. సంతృప్తి వస్తుంది. పాపములన్ని తొలగిపోతాయి.

II) **ఖాళీలను పూరించుము.**

1. కనకంబు మ్రోగునా
2. స్వర్గంబువేరేది
3. లక్షణంబుల
4. పాపములను చరచు

III) **సొంతవాక్యాలు.**

1. కృష్ణుని యొక్క కన్నతల్లి దేవకీదేవి.
2. మా అన్నయ్య పెళ్ళి ఎంతో ఆడంబరముగా జరిగింది.
3. కౌరవులు, పాండవులు రాజ్యమును పంచుకొనిరి.

## మనజాతిరత్న - పి.వి. నరసింహారావు (పేజీ - 48)

**V. క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దక్షిణ భారతదేశం నుండి తొలిసారి ప్రధాని పదవిని చేపట్టినవారు పి.వి.నరసింహారావుగారు. ఆయన 1991 నుండి 1996 వరకు ప్రధానమంత్రిగా తన సేవలను దేశానికి అందించారు.
2. పి.వి.నరసింహారావుగారి పూర్తిపేరు పాములపర్తి వెంకట నరసింహారావు. ఆయన జూన్ 28, 1921 వసంవత్సరంలో ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో గల లకినేపల్లి గ్రామంలో జన్మించారు.
3. పి.వి.నరసింహారావుగారు బహుభాషాపండితుడు. ఆయన ఎన్నో కథలు, కవితలు రాశారు. ఇతర భాషల నుండి తెలుగు, హిందీ భాషలలోకి అనేక పుస్తకాలు అనువదించారు. విశ్వనాథ సత్యనారాయణ గారు రాసిన "వేయిపడగలు" అను పుస్తకమును "సహస్రఫణ్" అను పేరుతో హిందీలోకి అనువదించారు.
4. పి.వి.నరసింహారావు గారిని ప్రజలు 'అపరచాణుక్యుడు,' 'భారత ఆర్థిక సంస్కరణలకు తండ్రి,' 'జ్ఞానసింధువు' అను అనేక పేర్లతో కొనియాడారు.

**VI) క్రింది ఖాళీలను పూరించుము.**

1) కవిసామ్రాట్ 2) వేయిపడగలు 3) సహస్రఫణ్ 4) తెలుగు

## కాలములు (పేజీ - 50)

**I) క్రింది వాక్యములు ఏకాలములో నున్నవో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | వర్తమాన కాలము | 2. | భూతకాలము |
| 3. | భవిష్యత్ కాలము | 4. | భవిష్యత్ కాలము |
| 5. | భూతకాలము | 6. | వర్తమాన కాలము |

II) **క్రింది వాక్యములను ఇతర కాలములలోనికి మార్చి వ్రాయుము.**

1. నేను అన్నము తిన్నాను.
   నేను అన్నము తింటాను.
2. ఈ రోజు మా అక్క ఢిల్లీ వెళ్ళుచున్నది.
   రేపు మా అక్క ఢిల్లీ వెడుతుంది.
3. మేము మా ఇంటివెనుక ఖాళీస్థలములో పూలమొక్కలు నాటాము.
   మేము మా ఇంటివెనుక ఖాళీస్థలములో పూలమొక్కలు నాటుచున్నాము.

## దీనిపేరేమి? (పేజీ - 55)

III) **ఈ క్రింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.**

1. అనవసరం 2. సుఖం 3. నిస్సహాయం

4. గొప్పవారు.

V) **ప్రశ్న - జవాబులు.**

1. తమ పాఠశాలలోని విద్యార్థులు నీరు, ఆహారం, విద్యుత్తు మరియు ధనం అను వాటిని వృథా చేస్తున్నారని ప్రధానోపాధ్యాయిని చెప్పెను.
2. నీటిని వృథా కాకుండా ఈ క్రింది పద్ధతుల ద్వారా పొదుపు చేయవచ్చునని రష్మి చెప్పింది. అవి 1. బడిలోగాని, వీధిలోగాని, ఇంట్లోగాని పంపునుండి వృథాగా నీరు పోతూ వుంటే వెంటనే ఆ పంపుని కట్టేయాలి. 2. పంపునీటిని బక్కెట్లలో పట్టుకొని వాడుకోవాలి. 3. త్రాగే నీటిని అవసరమైనంత వరకే గ్లాసులో నింపుకోవాలి. 4. వర్షం నీరు వృథాగా పోకుండా ఇంకుడు గుంతలు తవ్వి జాగ్రత్త చేయాలి.
3. విద్యుత్తుతో మనం ఇంట్లో వాడుకొనే వస్తువులు బల్బులు, టి.వి, ఫ్యాను, ఫ్రిజ్, రైస్‌కుక్కర్, వాషింగ్ మెషీన్, మిక్సీ, ఎ.సి, కంప్యూటర్, మోటార్లు మొదలైనవి.

4. సూర్య తన ప్రసంగంలో తల్లి తండ్రులు బాక్సులో పెట్టి యిచ్చిన ఆహారాన్ని పిల్లలు సరిగ్గా తినకుండా చెత్తబుట్టల్లో, చెట్లవెనకాల, కుర్చీల కింద పారేస్తున్నారని చెప్పెను. అంతేగాక ఇళ్ళలోను, ఫంక్షన్లలోను తినుబండారాలను కంచం నిండా వేసుకొని తినలేక పారేస్తూ ఆహారాన్ని వృథా చేస్తున్నారని చెప్పాడు.

5. బడి పిల్లలంతా "వృథాచేయడం మానేద్దాం ! సదా పొదుపును పాటిద్దాం ! అన్నిటా అభివృద్ధిని సాధిద్దాం !" అని ప్రతిజ్ఞ చేశారు.

## సామెతలు - జాతీయాలు (పేజీ - 57,58)

**II) ఈ క్రింది బొమ్మల సాయంతో సామెతలు చెప్పండి రాయండి.**

1. పులిని చూసి నక్క వాతపెట్టుకొన్నట్లు.
2. దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.
3. కుక్క కాటుకు చెప్పు దెబ్బ.
4. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు.
5. కాలు కాలిన పిల్లిలా తిరుగుట.
6. లేడికి లేచిందే పరుగు.
7. రోలు వెళ్ళి మద్దెలతో మొరపెట్టుకొంది.
8. అందని ద్రాక్ష పళ్ళు పుల్లన.

## జాతీయాలు (పేజీ - 59)

**I) సామెతలను సరిచేసి వ్రాయుము.**

1. ఎంత చెట్టుకి అంతగాలి.
2. అదుగో పులి అంటే ఇదుగో తోక.
3. ముందు నుయ్యి వెనుక గొయ్యి.

## విభక్తులు - ప్రత్యయములు (పేజీ - 61)

I) **వాక్యములలోని ఖాళీలను సరియైన ప్రత్యయములతో పూరించుట.**

1. రాముడు అడవికి వెళ్ళెను.
2. నేను బడిలో గాంధీజీ గురించి ఉపన్యాసం ఇవ్వాలి.
3. శ్రీ రామునితో పాటు సీత, లక్ష్మణుడు అడవికి వెళ్ళారు.
4. దేవుని దయ వలన నేను పరీక్ష బాగా రాశాను.
5. ఈ కలమును వాడికి ఇవ్వాలి.
6. హరి కంటె గోపి పెద్దవాడు
7. పాప కొరకు అమ్మ బజారు నుండి ఆ బొమ్మ తెచ్చింది.
8. ఓ సీతా ! తొందరగా రా !

II) **క్రింది విభక్తులకు ప్రత్యయములను వ్రాయుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | షష్ఠీవిభక్తి | - | కిన్, కున్, యొక్క, లోన్, లోపల |
| 2. | ప్రథమా విభక్తి | - | డు, ము, వు, లు |
| 3. | చతుర్థీవిభక్తి | - | కొరకున్, కై |
| 4. | ద్వితీయావిభక్తి | - | నిన్ ,నున్, లన్, కూర్చి, గురించి |

## సుగుణ సుధ (పేజీ - 64)

I) **క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. విద్య అనెడి సంపద చాలా గొప్పది. దానిని ఎవరు బలవంతముగా తీసుకోలేరు. దొంగలు ఎత్తుకు పోలేరు. అన్నదమ్ములు పంచుకొనలేరు. అట్టి సంపదను కలిగినవాడు లోకములో మిక్కిలి గొప్పవాడు.
2. మంచివారితో స్నేహం చేయుట వలన సామాన్యుడు కూడా ఆ మంచి వారి గుణాలను నేర్చుకొంటాడు.
3. మంచివారు ఇతరులనుండి ఏమీ కోరకుండానే వారికి సహాయం చేస్తారు. ఇది మంచి వారి యొక్క సహజ లక్షణం.

4. చెట్లు జీవించి వున్నంత కాలం పండ్లనిస్తాయి. అంతేగాక అది చనిపోయిన తరువాత కూడా వాటి (కాండము) శరీరము మానవులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. కాబట్టి త్యాగగుణమునకు చెట్లును గురువులుగా చెప్పవచ్చును.

II) **ఖాళీలను పూరించుట.**

1. విశ్వ వర్ధనంబు విద్యాధనమురా
2. పుష్పసౌరభంబు పొందుదా దారంబు
3. ఇనుడు వెలుగు నిచ్చు, ఘనుడు వర్షము నిచ్చు
4. త్యాగభావమునకు తరువులే గురువులు